TIMES OF VARTHA (10-08-24)MA_times of varha main (13-2).qxd 8/10/2024 6:41 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్దన్ రెడ్డి

తెలంగాణ | శనివారం, 10 - ఆగష్టు - 2024 | సంపుటి : 16 | సంచిక : 16 | పేజీలు 08 | వెల : 6/-

సిసోడియాకు బెయిల్

న్యూఢిల్లీ

17 నెలలుగా జైలులో ఉన్న ఆప్ నేత మనీష్ శిసోడియాకు సుప్రీం కోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. ఈ సందర్భంగా దిగువ న్యాయస్థానాలను సుప్రీం కోర్టు తీవ్రంగా మందలిస్తూ, విచారణ లేకుండా సుదీర్ఘ కాలం ఆయనను జైలులో నిర్బంధించడం వేగవంతమైన విచారణకు ఆయనకు గల హక్కును తోసిపుచ్చడమే అని వ్యాఖ్యానించింది. 'బెయిల్ రూల్, జైలు మినహాయింపు' అనే సూత్రాన్ని విచారణ న్యాయస్థానాలు, హైకోర్టులు గుర్తించవలసిన తరుణంఇదే అని న్యాయమూర్తులు బిఆర్ గవాయ్, కెవి విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం పరుష పదజాలంతో తీర్పులో స్పష్టంచేసింది. శిసోడియాను 'సమాజంలో లోతైన మూలాలు ఉన్న' వ్యక్తిగా బెంచ్ అభివర్ణిస్తూ, 'తరచు పరిగణిస్తున్నట్లుగా ఒక నేరానికి దోషిగా ప్రకటించడానికి ముందు సుదీర్ఘ కాలం నిర్బంధంలో ఉంచడం విచారణ లేకుండా శిక్షగా మారడానికి అనుమతించరాదు' అని అన్నది. ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి శిసోడియాను సిబిఐ, ఇడి ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కుంభకోణంతో ముడిపడిన అవినీతి, మనీ లాండరింగ్ కేసుల్లో అరెస్టు చేశాయి. రెండు కేసుల్లో శిసోడియాకు సర్వోన్నత న్యాయస్థానం బెయిల్ మంజూరు చేయడంతో ఆయన రూ. 10 లక్షల బెయిల్ బాండ్, అంతే మొత్తానికి రెండు ష్యూరిటీలను సమర్పించిన తరువాత జైలులో నుంచి విడుదల కావచ్చు. శిసోడియా బెయిల్‌కు నిబంధనలను న్యాయమూర్తులు వివరిస్తూ, ఆయన తన పాస్‌పోర్ట్‌ను ప్రత్యేక విచారణ కోర్టుకు అందజేయవలసి ఉంటుందని, సాక్షులను ప్రభావితం చేయడానికి గాని, సాక్షాన్ని తారుమారు చేయడానికి గాని ఎటువంటి ప్రయత్నమూ చేయరాదని స్పష్టం చేసింది. 'సుమారు 17 నెలల మేరకు సుదీర్ఘ కాలం నిర్బంధంలో ఉండడాన్ని, విచారణ ఇంకా ఆరంభం కాకపోవడాన్ని బట్టి ఫిర్యాదీ(శిసోడియా) శీఘ్ర విచారణకు తనకు గల హక్కును కోల్పోయారని మేము భావిస్తున్నాం' అని బెంచ్ తెలిపింది. 'ఈ కోర్టు భావించినట్లుగా శీఘ్ర విచారణకు హక్కు, స్వేచ్ఛకు హక్కు పరమపవిత్రమైన హక్కులు. ఈ హక్కులను తోసిరాజనడంపై విచారణ కోర్టు, హైకోర్టు ఈ అంశానికి తగు ప్రాధాన్యం ఇచ్చిం ఉండవలసింది' అని బెంచ్ పేర్కొన్నది. బెంచ్ పూర్వపు తీర్పుల గురించి ప్రస్తావిస్తూ, ఒక శిక్షగా బెయిల్‌ను నిలుపుదల చేయరాదన్న పక్కా సూత్రాన్ని కాలక్రమేణా విచారణ కోర్టులు, హైకోర్టులు విస్మరించాయని కోర్టు అభిప్రాయపడిందని తెలియజేసింది. 'బెయిల్ మంజూరు వ్యవహారాల్లో విచారణ కోర్టులు, హైకోర్టులు పరమ జాగ్రత్త వహిస్తున్నట్లుగా ఉందని మా అనుభవాన్ని బట్టి మేము చెప్పగలం. బెయిల్ రూల్ అని, నిరాకరణ మినహాయింపు అన్న సూత్రాన్ని ఒక్కొక్కసారి అందుకు విరుద్ధంగా పాటిస్తున్నారు' అని బెంచ్ వ్యాఖ్యానించింది. సూటిగా ఉండే కేసుల్లో కూడా బెయిల్ మంజూరు చేయకపోవడం వల్ల సర్వోన్నత న్యాయస్థానానికి కుప్పలు తెప్పలుగా బెయిల్ పిటిషన్లు వస్తున్నాయని, భారీగా కేసులు పెండింగ్‌లో ఉండడానికి ఇది దోహదం చేస్తున్నదని బెంచ్ తెలిపింది. విచారణ వేగంగా పూర్తి అవుతుందనే ఆశతో అపరిమిత కాలానికి శిసోడియాను జైలులోనే ఉంచడం రాజ్యాంగం 21వ అధికరణం కింద స్వేచ్ఛకు ఆయనకు

మిగతా 8లో..

అమన్ కంచుమోత



పారిస్: ఒలింపిక్స్‌లో భారత్ మరో పతకం సాధించింది. శుక్రవారం రెజ్లింగ్‌లో భారత ఆటగాడు అమన్ సెహ్రావత్ కాంస్య పతకం సాధించాడు. పురుషుల 57 కిలోల ఫ్రిస్టయిల్ విభాగంలో అమన్ సెహ్రావత్ ఈ పతకం సొంతం చేసుకున్నాడు. కాంస్యం కోసం జరిగిన పోరులో అమన్ 135 తేడాతో డారియన్ (ప్యూర్టోరికా)పై జయభేరి మో గించాడు. ఆరంభంలో అమన్ కాస్త వెనుకబడ్డాడు. తొలి రౌండ్‌లో డారియన్ పైచేయి సాధించాడు. కానీ ఆ తర్వాత అమన్ అనూహ్యంగా పుంజుకున్నాడు. అద్భుత ఆటతో ప్రత్యర్థిని హడలెత్తించాడు. తొలి హాఫ్ ముగిసే సమయానికి 63 ఆధిక్యంలో నిలిచాడు. తర్వాత మరింత మెరుగైన ప్రదర్శనతో అలరించాడు. ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా లక్ష్యం దిశగా సాగాడు. ఇదే క్రమంలో అలవోక విజయం సాధించి పతకం దక్కించుకున్నాడు. అమన్ పతకంతో పారిస్ ఒలింపిక్స్‌లో భారత పతకాల సంఖ్య ఆరుకు చేరింది. ఈ క్రీడల్లో భారత్ ఇప్పటి వరకు ఐదు కాం స్య పతకాలు, ఒక రజతం గెలుచుకుంది.

ఫ్యూచర్ స్టేట్ తెలంగాణ

- తెలంగాణకు ట్యాగ్‌లైన్ ఖరారు చేసిన ముఖ్యమంత్రి రేవంత్
- హైదరాబాద్ పునర్నిర్మాణ ప్రాజెక్టులకు పర్యాయపదమిది
- రండి.. అంతా కలిసి సరికొత్త భవిష్యత్తును తీర్చిదిద్దుకుందాం
- అమెరికాలో ఏఐ రౌండ్ టేబుల్ సదస్సులో ముఖ్యమంత్రి పిలుపు
- గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తామన్న ఆరమ్ ఈక్విటీ పార్టనర్స్
- పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల స్థాయికి మంత్రి శ్రీధర్ బాబు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణకు 'ఫ్యూచర్ స్టేట్' అనే ట్యాగ్‌లైన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖరారు చేశారు. ఈ ఫ్యూచర్ స్టేట్ ప్రాజెక్టుల్లో భాగస్వామి అయ్యేందుకు ప్రముఖ టెక్ దిగ్గజం అడోబ్ సంస్థ సానుకూలత వ్యక్తం చేసింది. హైదరాబాద్‌లో రిసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు ప్రముఖ బయో టెక్నాలజీ కంపెనీ ఆమ్జెన్ సిద్ధమైంది. ఈ ఏడాది చివర్లో ప్రారంభమయ్యే ఈ రిసెర్చి సెంటర్లో 3000 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. అలాగే.. కృత్రిమమేధ ఆధారంగా పనిచేసే తదుపరి తరం గ్రీన్ డేటా సెంటర్‌ను త్వరలో హైదరాబాద్‌లో నిర్మించ నున్నట్టు ఆరమ్ ఈక్విటీ పార్ట్‌నర్స్ సంస్థ ప్రకటించింది. తెలంగాణకు పెట్టుబడులు సమకూర్చేందుకు అమెరికాలో పర్యటిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి వివిధ కంపెనీల అధిపతులు, ప్రతినిధులతో చర్చలు జరిపారు. డాలస్, క్యాలిఫోర్నియా తదితర పట్టణాల్లో పర్యటించి రాబోయే దశాబ్ద కాలంలో ఫ్యూచర్ స్టేట్‌గా నిలవనున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. క్యాలిఫోర్నియాలో ఇండియన్ కాన్సులేట్ జనరల్ నిర్వహించిన 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్.. బిజినెస్' రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో టెక్ యూనీకార్న్ సీఈవోలను ఉద్దేశించి మాట్లాడారు. "అమెరికాలో నేను గమనించింది ఏమిటంటే.. ప్రతి రాష్ట్రానికీఒక ప్రత్యేక లక్ష్యం ఉంది. దాన్ని సూచించే ఒక నినాదం (ట్యాగ్‌లైన్) ఉంది. న్యూయార్క్ స్టేట్‌కి 'అవుటాఫ్ మెనీ.. వన్'.. టెక్సాస్‌కు 'లోన్ స్టార్ స్టేట్'.. కాలిఫోర్నియాకు 'యురేకా' అనే నినాదాలున్నాయి. ఇవి నన్ను బాగా ఆకర్షించాయి. మన దేశంలో రాష్ట్రాలకు ఇటువంటి ప్రత్యేక నినాదాల్లేవు. తెలంగాణకు కూడా ఇలాంటి ట్యాగ్‌లైన్ ఒకటి పెట్టుకోవాలని అనిపించింది. మా లక్ష్యానికి అనుగుణంగా ఇక నుంచి తెలంగాణకు అటువంటి లక్ష్య నినాదం పెట్టుకుందాం. ఇకపై రాష్ట్రాన్ని 'తెలంగాణ.. ఫ్యూచర్ స్టేట్' అని పిలుద్దాం" అని పిలుపునిచ్చారు. హైదరాబాద్ పునర్నిర్మాణంలో భాగంగా తమ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులతో రాష్ట్రానికి ఈ నినాదం పర్యాయపదంగా నిలుస్తుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్, నెట్ జీరో సిటీ వంటి లక్ష్యాలు తమ ముందు ఉన్నాయన్నారు. అందుకే యూనీకార్న్

మిగతా 8లో..

రెవెన్యూ అధికారి రూ.6.07 కోట్ల ఆస్తి

- ఏసీబీ దాడుల్లో మున్సిపల్ కార్పొరేషన్ అధికారి రిమాండ్
- ఏకకాలంలో మూడు చోట్ల ఏసీబీ సోదాలు
- ఇంచార్జీ రెవిన్యూ ఆఫిసర్ నరేంధర్ ఆక్రమ ఆస్తులు రూ.6.07 కోట్లు
- రూ.2.93 కోట్ల నోట్ల కట్టలే బ్యాంకులో బ్యాలెన్స్ రూ.1.10
- ఎసిబి చరిత్రలో ఉమ్మడి జిల్లాలో తొలిసారి కోట్ల ఆస్తులు ఉద్యోగి వద్ద లభ్యం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ ఇంచార్జీ రెవిన్యూ ఆఫిసర్ దాసరి నరేంధర్ ఇంట్లో దొరికిన ఆస్తులు చిట్టా, నోట్ల కట్టలను చూసి ఎసిబి అధికారుల కళ్లు బైర్లు కమ్మాయి. నెల రోజుల క్రితం అవినితి నిరోధక శాఖకు అందిన విశ్వసనీయ సమచారం మేరకు శుక్రవారం తెల్లవారు జామున నిజామాబాద్ ఎసిబి అధికారులు నిజామాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ సూపరింటేండేంట్ దాసరి నరేంధర్ ఇంటిపై తెల్లవారు జామున దాడి చేశారు. ఆక్రమాస్తులు కూడబేట్టారని వచ్చిన పిర్యాదు మేరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్ లో ఉన్న ఆశోక టవర్ లోని నరేందర్ ఇంటిలో, నగరంలోని కోటగల్లిలోని మరో ఇంటిలో, నిర్మల్ లోని బందువుల ఇళ్లలో ఎకకాలంలో సోదాలు నిర్వహించారు. సోదాలలో మొత్తం లభించిన ఆస్థులు, నగధు, బంగారం విలువ రూ.6.07 కోట్లుగా గుర్తించారు. ఇంట్లో నోట్ల కట్టల విలువనే రూ.2.93 కోట్లుగా తెలింది. అయితే రూ.500 నోట్ల కట్టలను లెక్కించాడానికి ఎసిబి అధికారులకు క్యాష్ కౌంటింగ్ మేషన్ లను వాడారు. నోట్లను లెక్కించాడానికి సుమారు ఆరు గంటలకు పైగా సమయం

మిగతా 8లో..

తొమ్మిదేళ్లకే బాలికకు పెళ్లి

న్యూఢిల్లీ : తొమ్మిదేళ్లకే బాలికకు పెళ్లి ..బాదరబందీ. ఇరాక్‌లో ఈ మేరకు నూతన చట్టం తీసుకురానున్నారు. బాలికలు తొమ్మిదేళ్ల ప్రాయానికి వస్తే పెళ్లి చేయడాన్ని చట్టబద్ధం చేసే దిశలో అక్కడ కసరత్తు మొదలైంది.దీనితో నిండా బాల్యం దశలో ఉండే ఈ వయస్సు పసివారికి ఇది జీవితక్రమాన్ని మార్చనుంది. దేశంలోని వ్యక్తిగత చట్టాన్ని సవరించి ఇప్పటివరకూ బాలికలకు ఉన్న వివాహ అర్హత వయోపరిమితి 18ని సగానికి సగం అంటే 9 ఏండ్ల స్థాయికి కుదించేందుకు ఈ చట్టం తీసుకురానున్నారు. పార్లమెంట్‌లో దీనికి సంబంధించిన బిల్లును ప్రతిపాదించారు. దీనిపై దేశంలో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం అయ్యాయి. బిల్లును న్యాయమంత్రిత్వశాఖ సభలో ప్రవేశపెట్టింది. తొమ్మిదేళ్లకే ఆడపిల్ల పెళ్లికి అనుమతించడం, చట్టబద్ధత కల్పించడం వల్ల పెద్ద ఎత్తున బాల్య వివాహాలను ప్రోత్సహించినట్లు అవుతుంది. అంతేకాకుండా ఓ తరాన్ని మరింతగా వెనకకు నెట్టినట్లు అవుతుందని విమర్శలు మిన్నంటుతున్నాయి. చిన్ననాటనే గర్భవతులు కావడం, గృహహింస వంటి పలు జీవన్మరణ సమస్యలను ఎదుర్కొవల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం అయింది. ఇరాన్‌లో ఇప్పుడు తలపెట్టిన బిల్లు చట్టరూపం దాలిస్తే బాలికలు తొమ్మిదేళ్లకు , బాలలు 15 ఏండ్ల వయస్సు వచ్చేసరికి వివాహ అర్హత పొందుతారు. ఈ పరిణామం రేపటి తరానికి చీకట్లే మిగులుస్తుందని ఆవేదన వ్యక్తం అవుతోంది. ఇప్పటికే దేశంలో వయోపరిమితి 18 కన్నా తక్కువ లోపే 29 శాతం మంది బాలికలకు ఇరాక్‌లో గుట్టుచప్పుడు కాకుండా పెళ్లిళ్లు అయిపోతున్నాయి. వారు జీవనక్రమంలో ఇంట బందీలుగా బయట బురఖా బతుకులుగా గడపాల్సి వస్తోంది.

మిగతా 2లో..

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లనే సుంకిశాల ప్రమాదం : కెటిఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సుంకిశాల ప్రాజెక్టుపై ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తున్నదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. పరిపాలన చేతగాక కెసిఆర్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆ ప్రాజెక్టుకు పునరుజ్జీవం తెచ్చిందే బిఆర్ఎస్ ప్రభుత్వమని చెప్పారు. సుంకిశాల ప్రమాదం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. నాగార్జున సాగర్‌లో డెడ్ స్టోరేజి ఉన్నా హైదరాబాద్‌కు నీటికష్టాలు రాకూడదనే ఈ ప్రాజెక్టు చేపట్టామన్నారు. హైదరాబాద్‌తోపాటు చుట్టుపక్కల గ్రామాలకు సాగు, తాగునీటి కోసం సుంకిశాల ఉపయోగపడుతుందని చెప్పారు. తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎంఎల్ఎలు కె.పి.వివేకా నంద, ముఠా గోపాల్‌తో కలిసి కెటిఆర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ, కృష్ణానదికి నాలుగేండ్లు నీళ్లు రాకపోయినా ప్రాజెక్టుతో ఇబ్బందులు రావని స్పష్టం చేశారు. ఢిల్లీ, బెంగళూరు, చెన్నైలో నీటికోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, హైదరాబాద్‌లో నీటి కోసం ఇబ్బందులు పడే పరిస్థితి లేదని అన్నారు. హైదరాబాద్‌కు 50 ఏండ్లు తాగునీటి అవసరాలకు సరిపడేలా తమ హయాంలో ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. సుంకిశాల ఘటనను ప్రభుత్వం ఎందుకు తొక్కిపెట్టిందని ప్రశ్నించారు. ఆగస్టు 2న ఉదయం 6 గంటలకు ఘటన జరిగితే ప్రభుత్వానికి సమాచారం లేదా..? లేక విషయాన్ని కప్పిపెట్టారా..? అని నిలదీశారు. ఒకవేళ ఈ ఘటన ముఖ్యమంత్రికి తెలియకపోతే అంతకన్నా సిగ్గుచేటు లేదని మండిపడ్డారు. శాసనసభ సమావేశాలు జరుగుతున్న ప్పుడు సుంకిశాల ప్రాజెక్టు ప్రమాదం జరిగిందని, కానీ ఈ ఘటనపై శాసనసభలో ప్రకటన చేయలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్వాకం, పర్యవేక్షణ లోపం వల్ల హైదరాబాద్ ప్రజలకు తీరని నష్టం వాటిల్లిందని వాపోయారు. త్వరత్వరగా పనులు చేయాలని హడావిడిగా గేట్లు పెట్టడంతోనే ప్రమాదం జరిగిందని ఆరోపించారు. ప్రభుత్వ నిర్వహణ లోపంతోనే గోడ కూలిందని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ ప్రాజెక్ట్ పనులు చేస్తున్న ఏజెన్సీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. సుంకిశాల ఘటనపై న్యాయ విచారణ చేయాలని అన్నారు. మున్సిపల్ శాఖను తనవద్దే పెట్టుకున్న సిఎం రేవంత్ ఈ ఘటనకు బాధ్యత వహించాలని పేర్కొన్నారు. మేడిగడ్డలో ఏమైనా జరిగితే కేంద్రం వెంటనే స్పందిస్తుందని,ఎన్‌డిఎస్ఎ హడావిడిగా రిపోర్టు ఇస్తుందని కానీ ఇప్పుడు కేంద్రం స్పందించడం లేదు..బిజెపి నాయకులు ఎవరూ మాట్లాడటం లేదని విమర్శించారు.

మిగతా 8లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 10-08-2024

వినేష్ పోగట్‌కు సిల్వర్ మెడల్ ఇవ్వాల్సిందే

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

కేవలం 100 గ్రాముల బరువు అధికంగా ఉన్న కారణం తో 50 కేజీల కుస్తీ పోటీల విభాగంలో అనర్హత వేటుపడిన వినేష్ ఫోగట్ భారత స్టార్ రెజ్లింగ్ క్రీడాకారినికి అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం సిల్వర్ మెడల్ ఇవ్వాల్సిందేనని బాన్సువాడ క్రీడాకారుడు, క్రికెట్ శిక్షకులు పంతులు నరేష్ డిమాండ్ చేశారు. కింద ప్రభుత్వం చొరవ తీసుకొని అంతర్జాతీయ ఒలింపిక్ సంఘంపై ఒత్తిడి తెచ్చి దినేష్ ఫోగట్ క్రీడాకారినికి సిల్వర్ మెడల్ వచ్చే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. మొన్న జరిగిన పోటీలో మల్ల యోధుల మొదటి ర్యాంకర్ ను అద్భుతంగా ఓడించి ఫైనల్ కు దూసుకు వచ్చిన ఫోగట్ పోరాట ప్రతిమ చిరస్మరణీయమైనదని ఆయన కొనియాడారు. అంతర్జాతీయ క్రీడారంగంలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్న దినేష్ ఫొగట్ ఫైనల్ మ్యాచ్ కు ముందు 100 గ్రాములు అధిక బరువు ఉందని ఆమె భారతీయ హృదయాలను కలచివేసిందని అన్నారు. పరి ఒలింపిక్స్ లో పతకం సాధించిన భారత హాకీ జట్టుకు,జవాలిన్ త్రో లో పతకం సాధించిన నీరజ్ చోప్రా లకు క్రీడాకారుల తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యతో పాటు క్రీడలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టినట్లయితే భవిష్యత్తులో ఒలింపిక్స్ లో భారతదేశానికి మెరుగైన ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

పండ్ల పూల మొక్కల పంపిణీ

కార్యక్రమాన్ని ప్రారంభించిన సరిపూడి రమాదేవి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 11వ డివిజన్ లో రాష్ట్ర వ్యవసాయ సహకార చేనేత శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం స్థానిక 11వ డివిజన్ కార్పొరేటర్ సరిపూడి రమాదేవి సతీష్ పండ్ల పూల మొక్కలను ఇంటింటికి పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో డివిజన్ ముఖ్య నాయకులు కీసర పద్మజా రెడ్డి,నూతలపాటి నాగేశ్వరావు గారు,సాయిబాబా,ఫరీద్ ఖాద్రి,నరసింహారావు,విజయ ,స్పెషల్ ఆఫీసర్ రజిని,జవాన్ శ్రీకాంత్,అంగన్వాడీ టీచర్ నాగమణి,ఆశ వర్కర్ దుర్గ పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

విద్యుత్ మరమ్మత్తుల దృశ్య చంద్రుగొండ మండలంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నదని విద్యుత్ శాఖ ఏఈ ఎంఎల్ నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. రెండో శనివారం సందర్భంగా 33/11 కేవీ చంద్రుగొండ ఉప కేంద్రం నందు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు చంద్రుగొండ, అయ్యన్నపాలెం, తిప్పనపల్లి, మహమ్మద్ నగర్, సత్యనారాయణపురం, బాలికుంట, బెండలపాడు, గుర్రాయి గూడెం, గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. కావున ఆయా గ్రామాలకు చెందిన వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

నాగులవంచ గ్రామపంచాయతీలో ముమ్మరంగా పారిశుద్ధ కార్యక్రమాలు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామపంచాయతీలో మండల విస్తరణ అధికారి మల్లెల రవీంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో,గ్రామ కార్యదర్శి రేణుక ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, స్థానిక ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, ఆయాలు, గ్రామ దీపికలు పారిశుద్ధ్య కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు.డ్రైనేజీలో బ్లీచింగ్ చల్లడం తో పాటు మురికి నీరు నిల్వ ఉన్నచోట కిరోసిన్ ని వేస్తున్నారు. డెంగ్యూ జ్వరాలు రాకుండా నిల్వ ఉన్న నీటిని పారబోయిస్తున్నారు.బస్టాండ్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారు గామ దీపిక విక్టోరియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రఏఎన్ఎంలు వారి సిబ్బంది పాల్గొన్నారు.

తొమ్మిదేళ్లకే బాలికకు పెళ్లి

పుట్టిన బాలిక జ్ఞానం సంతరించుకునే నాటికే బయటి ప్రపంచంతో ఎటువంటి పరిచయం లేకుండా , వారిని జీవచ్ఛవాలుగా చేసేందుకు ఈ విధమైన చట్టాన్ని తీసుకువస్తున్నారని హక్కుల సంఘాలు , పౌర సమాజం నిరసన వ్యక్తం చేస్తోంది. బాలికలకు వివాహ వయస్సు తగ్గింపు బిల్లును ఇరాక్‌లో ముందుగా జులైలోనే తీసుకురావడానికి యత్నించారు. అయితే తీవ్ర వ్యతిరేకత రావడంతో వెనకకు తీసుకుని ఇప్పుడు ఆగస్టులో దీనిలో కొన్ని కొత్త విషయాలు జోప్పించి బిల్లు పెట్టారు.

వెంగళరావు ప్రాజెక్టు పనులు చేపట్టాలి ఆయకట్టు రైతులను ఆదుకోవాలి

- గత ప్రభుత్వంలో మంజూరైన పనులను పూర్తి చేయాలి
- పోడు సమస్యను పరిష్కరించిన పార్టీ బిఆర్ఎస్
- మాజీ జడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

వెంగళరావు సాగర్ ప్రాజెక్టు పనులను వెంటనే ప్రారంభించాలని మాజీ జెడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి డిమాండ్ చేసారు. శుక్రవారం చంద్రుగొండ మండల కేంద్రంలో బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాల చెందిన రైతులు వెంగళరావు సాగర్ ప్రాజెక్టు కింద వందల ఎకరాల్లో ఆయ కట్టు సాగు అవుతుందని.అలాంటి ఆయకట్టు అలుగు తెగి పోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత ప్రభుత్వంలో మంత్రులు, అప్పటి ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వర రావు, నిధులు మంజూరు చేయిస్తానని అంచనా వ్యయం తయారు చేసి పంపించాలని అధికారులను ఆదే శించిన కూడా అధికారుల నిర్లక్ష్యం వల్ల పనుల పురోగతి ముందుకు పోలేదన్నారు. ఇప్పటికైనా ప్రస్తుత ఎమ్మెల్యే ఆయకట్టు రైతులను దృష్టిలో పెట్టుకొని వెంగళరావు ప్రాజెక్టు పనులను చేపట్టాల న్నారు. అలాగే గతంలో ఎన్నికల ముందు మండలానికి అభి వృద్ధి పనులకు మంజూరైన నిధులు కొంతమంది గుత్తేదారుల వల్ల పనులు నిలుపుదల చేయడం జరిగిందన్నారు. వెంటనే ఆ పనులను కూడా ప్రారంభించి గ్రామాల్లో మిగిలిపోయిన సిసి రోడ్లు, అభివృద్ధి పనులను చేపట్టాలన్నారు. పోడు సమస్యను సైతం గత ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో బిఆర్ఎస్ ప్రభుత్వం పోడు సాగుదారు రైతులందరికీ పోడుపట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే కొంతమంది పోడు సాగుదారులకు అధికారుల నిర్లక్ష్యపు సర్వే వల్ల పోడు పట్టాలు అందరికీ అందలేదన్నారు.

ఇదే విషయాన్ని జడ్పీ సమావేశంలో పలుమార్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వారికి కూడా న్యాయం చేయాలని కోరడం జరిగిందన్నారు.వారికి కూడా త్వరలోనే జిల్లా కలెక్టర్ న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం కూడా జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ,గుంపెన సొసైటీ మాజీ చైర్మన్ మేడ మోహన్ రావు,మండల ఉపాధ్యక్షులు సత్తి నాగేశ్వరరావు, మద్దిరాల చినపిచ్చయ్య, మండల యువజన సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ ప్రకాష్, నాయకులు కుంచపు కన్నయ్య, కాకా లక్ష్మయ్య, పాల్గొన్నారు.

పశువైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన స్పెషలాఫీసర్

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

చంద్రుగొండ మండల కేంద్రంలోని పశువైద్యశాలను శుక్రవారం మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని పలు రికార్డులను, ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువులకు, గొర్రెలు, మేకలకు, టీకాలను సకాలంలో వేయాలన్నారు. వర్షాకాలంలో పశువులకు వ్యాపించే వ్యాధులను సకాలంలో గుర్తించి వాటికి సరైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి వేమూరి సంతోష్ పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదిస్తున్న లింగం, అలవాల

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన వాకా వీరారెడ్డి సరాస్వతి దంపతుల కుమారుడు వాకా సాయి వీరారెడ్డి వివాహానికి శుక్రవారం కాంగ్రెస్ నాయకులు, చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు, పాత్రికేయులు అలవాల వెంకట నరసయ్య, కాశీపోయిన రామారావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఎంఎంఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ వివాహానికి బంధువులు, స్నేహితులు అధిక సంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వది శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తూము నరసింహారావు ,గ్రామ పెద్దలు ఇనుకుళ్ళ నాగసూరారెడ్డి, కురుగుంట్ల సందీప్ రెడ్డి, దేవరపల్లి సుధాకర్ రెడ్డి, ఇనుకుల్ల దివాకర్ రెడ్డి, చల్ల వెంకటేశ్వర రెడ్డి, ఆసం ప్రభాకర్ రెడ్డి తదితరులు హాజరైనారు.

నాగుల పంచమి సందర్భంగా ఉచితంగా ఆవుపాలను పంపిణీ

చేసిన బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్, బారాస నేత, షేక్ జుబేర్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

నాగుల పంచమి సందర్భాన్ని పురస్కరించుకొని బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్, బారాస బాన్సువాడ నియోజకవర్గ నాయకుడు, షేక్ జుబేర్ శుక్రవారం నాగదేవతల ఆలయాల వద్ద ఉచితంగా మహిళా భక్తులకు ఆవుపాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఆడపడుచులు ఎంతో పవిత్రంగా భావించి పూజించే నాగదేవతల పూజా మహోత్సవంలో తన వంతు భాగంగా,సేవా దృక్పథంతో ఆవు పాల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. సమాజంలో అందరూ బాగుండాలి,అందులో నేనుండాలి.అనే భావనతో బాన్సువాడ

నియోజకవర్గం లోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండేలా నాగదేవత అమ్మవారు ఆశీర్వదించాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం బారాస ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

భక్తుల సందడితో నాగదేవత ఆలయాలు

పాముల పుట్టలో పాలు పోసిన మహిళ భక్తులు....

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఆడపడుచులు ఎంతో వైభవంగా నిర్వహించుకుని నాగుల పంచమి వేడుకలు బాన్సువాడ నియోజకవర్గం లోని అన్ని మండలాలలో గ్రామాలలో అతి వైభవంగా కొనసాగాయి. ఉదయం నుంచి మహిళలు పెద్ద ఎత్తున నాగదేవత ఆలయాలకు, పాముల పుట్ట వద్దకు చేరుకొని ఆ నాగదేవత ను స్మరించుకుంటూ, తమ కుటుంబాలను చల్లగా చూడా లి తల్లి అంటూ ప్రార్థిస్తూ, పాలు పోసి, మంగళ హారతులు ఇచ్చి ,నాగదేవత నుమనసారా కొలుచుకున్నారు. శుక్రవారం నాగదేవత ఆలయాలు మహిళా భక్తులతో కిటకిటలాడాయి. పుట్టలో పాలు, పేలలు, మంగళ హారతులు, నాగ దేవతకు సమర్పించుకున్నారు. అనంతరం పుట్టలో పోసిన పాలతో తోబుట్టువులకు, కుటుంబ సభ్యులకు కండ్లు కడిగి, కట్న కానుకలు, చీరాసారా, బహుమతిగా తీసుకోవడం గత కొన్ని ఏళ్ల నుండి వస్తున్న ఆచారం. పిండి వంటలు చేసుకొని, సహ కుటుంబ సమేతంగా భుజించి, ఆనందభరిత వాతావరణంలో నాగుల పంచమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. స్వచ్ఛంద సంఘాలు, యువజన సంఘాలు, హిందుత్వ సంఘాలతో పాటు బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా భక్తులకు ఉచితంగా ఆవుపాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో శుక్రవారం నాగుల పంచమి సందర్భంగాఅయ్యప్ప ఆలయంలో ఉన్న నాగరాజు మందిరంలో నాగరాజు కు అయ్యప్ప ఆలయ కమిటీ తరఫున గురు స్వాములు, అమ్మ స్వాములు, భక్తులు, రుద్రాభిషేకం, క్షీరాభిషేకం, వేదమంత్రాల తోటి అభిషేకాలు ఘనంగా నిర్వహించారు.అభిషేకాలు పూర్తి అయిన తర్వాత స్వామివారికి నూతన వస్త్రధారణ, అలంకరణ, హారతి, నైవేద్యం,ఇచ్చి పూజాలు చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

రేషన్ డీలర్ అభ్యర్థులకు రాత పరీక్ష నిర్వహించిన ఆర్డిఓ రమేష్ రాథోడ్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్లోని 28 రేషన్ దుకాణాలకు డీలర్ల నియమకానికి శుక్రవారం ఎస్ఆర్ఎన్కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో బాన్సువాడ ఆర్డిఓ రమేష్ రాథోడ్, రాత పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్ల ఎంపికకు రాత పరీక్ష లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈనెల 14వ తేదీన ఆర్డీవో కార్యాలయం లో సంబంధిత అభ్యర్థులు ఒరిజినల్ ద్రవపత్రాలతో ఇంటర్వ్యూకి హాజరు కావాలన్నారు. 2 97 మంది అభ్యర్థుల లకు గాను 2 85 మంది హాజరైనట్లు ఆయన తెలిపారు. 12 మంది గైరాజరైనట్లు ఆయన తెలిపారు. పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో రేషన్ డీలర్ అభ్యర్థుల రాత పరీక్ష ముగిసింది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 10-08-2024

జీవకోటి మనుగడకు చెట్టే మూలం

స్వచ్ఛధనం - పచ్చదనం ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో స్వచ్ఛదనం - పచ్చదనంలో భాగంగా వనమహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హాజరయ్యారు. గురుకుల విద్యార్థులతో మాట్లాడారు. జీవకోటి మనుగాడకు చెట్టే ఆధారమన్నారు. చెట్టు లేకపోతే ఏ జీవి బ్రతకడానికి అవకాశం లేదన్నారు. అంటూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలాన్నారు. జిల్లాలో 34 లక్షల మొక్కలు నాటేలా లక్ష్యంగా పెట్టుకున్నామని అందులో 80 శాతం లక్షల మొక్కలు నాటారని మిగిలిన మొక్కలు నాటే కార్యక్రమం కూడా కొనసాగుతుందన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం ముగింపులో భాగంగా ఈరోజు రెండు లక్షలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఆవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా, ఇరిగేషన్ స్థలాలలో, చెరువులు, నదులలో, అటవీ భూములలో మొక్కలు నాటడానికి అనువైన స్థలాలు గుర్తించి మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగిస్తున్నామన్నారు. చెట్లను నాటడమే కాకుండా, వాటిని పరిరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. భవిష్యత్ తరాల కోసం చెట్లనాటి వాటిని పరిరక్షిస్తే ప్రకృతిని పరిరక్షించినట్లుగా ఆయన పేర్కొన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ పచ్చధనం పెంపు లక్ష్యాలతో ప్రభుత్వం

ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు పాటించాలని, ఇంట్లోని పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్‌హౌవస్తువుల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని, ఇల్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యుత్ లైన్లు, త్రాగునీటి సరఫరా పైప్ లైన్లకు దూరంగా అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు నాటాలని కలెక్టర్ సూచించారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో మంచి ఫలితాలు సాధించాలన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,

పారిశుధ్య నిర్వహణ పై ప్రజలకుఅవగాహన కల్పించాలని సూచించారు. హౌగ్యాస్ సబ్సిడీ దారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో, అధికారులు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నామ నిత్య శ్రీ మెదక్ జిల్లా కే గర్వకారణం

జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

అంతర్జాతీయ ఛాంపియన్షిప్-2024, బంగారు పతకాన్ని సాధించిన నామ నిత్యశ్రీ నిత్యశ్రీని అభినందించిన జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు "మార్షియల్స్ ఆర్ట్స్ కరటి ఛాంపియన్షిప్ 2024"ను హైదరాబాదులోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ పోటీలలో 30 దేశాల నుంచి 3,000 మంది బ్లాక్ బెల్ట్ సాధించిన వారు పాల్గొనగా మన మెదక్ జిల్లా నుంచి నామ నిత్యశ్రీ పాల్గొని ఛాంపియన్షిప్ 2024 తో పాటు బంగారు పతకాన్ని సాధించిందని, నిత్యశ్రీ గెలుపొందడం మెదక్ జిల్లాకే గర్వకారణం అని, జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు. నిత్యశ్రీ మాట్లాడుతూ నగేష్ మల్లూరి ,దినకర్ మాస్టర్ల సారథ్యంలో కోచింగ్ తీసుకొని, నిత్యం వారి సూచనలు సలహాలు పాటిస్తూ విజయం సాధించాలని తెలిపారు. నిత్యశ్రీ తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ కారణశీల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

తుంబూరు దయాకర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ చట్టాలను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని పొంగులేటి క్యాంప్ ఆఫీసు ఇన్ చార్జ్ తుంబూరు దయకర్ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ హెచ్ 16 ఐఎన్టీయూసీలో యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ , నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో ఖమ్మం టూ బోనకల్ అడ్డా డ్రైవర్లు చేరడం జరిగింది. పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో దయాకర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులు అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి కేవలం నాలుగు చట్టాలుగా మార్చడం సరికాదని అన్నారు. కార్మికులకు అండగా ఐఎన్టీయూసీ ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సత్తార్ మియా , ప్రధాన కార్యదర్శులు బొడ్డు సైదులు, తోట సైదులు , ఉపాధ్యక్షులు మధు గౌడ్ నగర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, ఉపాధ్యక్షులు జానీ, కుక్కల రామకృష్ణ, సహయ కార్యదర్శి రవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ యం వెంకట్ నాయుడు, మేడ రాంబాబు పాల్గొన్నారు.

మూడు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని సూపరిండెంట్‌కి వినతి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ ఏరియా హాస్పిటల్ ఎంసిహెచ్ హాస్పిటల్ నందు పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ, పేషెంట్ కేర్ కార్మికులకు రావలసిన మూడు నెలల బకాయి వేతనాలు సంబంధిత కాంట్రాక్టర్ ద్వారా చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏహెచ్‌అండ్‌ఎంసి హెచ్ హాస్పటల్ సూపరిండెంట్ విజయలక్ష్మి కితెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనిని ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు మాట్లాడుతూ కార్మికుల ఆర్థిక పరిస్థితి గమనించి మూడు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని ఆయన కోరారు. కొంతమంది కార్మికులకు పీఎఫ్ సమస్యను పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ కమర్ అలీ, సురేఖ, సంతోష్ గౌడ్, అనిల్, గంగారాం, సంగీత, అనిత, తదితరులు, పాల్గొన్నారు.

బాన్సువాడలో మాలమహానాడు నాయకుల సమావేశం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్స్ వాడ ఆర్ అండ్ బి అతిథి గృహం ఆఫీస్ లో శుక్రవారం ఎస్సీ వర్గీకరణ కు వెతిరేకంగా, సుప్రీం కోర్టు తీర్పు రద్దు అయ్యేవరకు ప్రతి గ్రామంలో మాల సంగం కమిటీ లు వేసి గ్రామ స్థాయి నుండి ఉద్యమాన్ని ఉధృతం చేసి కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వలకు మాలల ఉప కులాలను కలుపుకొని మాలలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేయాలనీ నాయకులు నిర్ణయం చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ వర్గీకరణ వెతిరేక పోరాట సమితి నాయకులు మేకల సాయిలు, దొన కంటి వెంకటేష్, నేర్రే నర్సింలు, దేశాయ్ పేట్ బిచ్చుంద ప్రశాంత్ కుమార్, దొన కంటి వినోద్, బుజ్జీ గారి సాయిలు, మల్లూరు సాయిలు, సుదీర్ కుమార్, మన్నె చిన్న సాయిలు, సందుల గంగారాం, డాక్టర్ సాయిలు, క్రిష్ణ, మన్నె నాగభూషణం, నాగారం గంగారాం, బి. రాములు, తదితరులు, పాల్గొన్నారు.

78 స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగ నిర్వహించాలి

ప్రభుత్వ పథకాలతో శకటాలు ఏర్పాటు చేయాలి

స్వాతంత్ర దినోత్సవం రోజు అధికారులందరూ హాజరుకావాలి

గ్రామ, మండల స్థాయిలో ప్రత్యేక అధికారులు జెండా ఆవిష్కరణ చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

ఆగస్టు15 రోజున స్వాతంత్ర దినోత్సవన్ని ఘనంగ నిర్వహించాలనీ సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో స్వాతంత్ర దినోత్సవం ఘనంగ నిర్వహించి , దేశానికి సేవ చేసిన ప్రముఖులను స్మరించుకోవలన్నరు. ఆగస్టు 15 రోజున ఉదయం 9 గం: కు జిల్లా కు వచ్చే అతిథులు జిల్లా పోలీసు కార్యాలయంలో జరుగు స్వాతంత్ర వేడుకల్లో 78వ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించిన ,అనంతరం ప్రజలను ఉద్దేశించి జిల్లాలో అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగిస్తారని తెలిపారు. అధికారులు సమన్వయంతో బ్యారికేడిగ్, పార్కింగ్ వేదిక ఏర్పాటు చేయాలన్నారు. సభ వేదికను పలు రంగుల పూలతో అలంకరించాలన్నారు. విద్యుత్ లో ఏలాంటి అంతరాయం కలగాకుండా చూడాలన్నారు. మెదక్ పట్టణం శుభ్రం గా



ఉండేలా చూడాలని ,సున్నపు లైన్ వేయాలని, ప్రోటో కాల్ ప్రకారం ఆహ్వాన పత్రికలు ముద్రించి అతిథులకు, స్వాతంత్ర సమర యోధులకు ఆహ్వానించి ఆతిథ్యం ఇవ్వలన్నారు. స్వయం సహాయక బృందాలను,యువతను సమీకరించాలని తెలిపారు. అధికారులందరూ సమన్వయం వేడుకనువిజయవంతంగా నిర్వహించాలన్నారు. స్వాతంత్ర దినోత్సవం లో ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టరు వేంకటేశ్వర్లు, అదనపు ఎస్పీ మహేందర్,మెదక్ ఆర్ డి ఓ రమాదేవి జిల్లా అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ని సమావేశ మందిరంలో శుక్రవారం స్థానిక ఎన్నికల సన్నద్ధం పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం స్థానిక ఎన్నికల కు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సంఘం నిబంధనలను తప్పకుండా పాటిస్తూ సన్నద్ధం కావాలన్నారు. నూతన వార్డుల ఏర్పాటు, వార్డుల విభజన, జనాభా, లింగ నిష్పత్తి ప్రాతిపదికన రికార్డు చేయాలన్నారు. రిజర్వేషన్ల అంశం ప్రభుత్వ పరిధిలో ఉన్నందున , తదుపరి ప్రభుత్వ ఆదేశాలు వచ్చేంతవరకు గ్రామా ,మండల స్థాయిలో సమాచారాన్ని క్రోడీకరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, ఎంపీ ఓలు, ఎంపీడీవోలు, ఆపరేటర్లు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ ఆదివాసి దినోత్సవంలో పాల్గొన్న బాన్సువాడ ఆర్డీవో రమేష్ రాథోడ్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని గిరిజన వసతి గృహంలో శుక్రవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో బాన్సువాడ మండల ప్రత్యేక అధికారి, ఆర్డిఓ, రమేష్ రాథోడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మార్గదర్శకం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆదివాసుల వేషాధారణాలు ప్రదర్శించిన డాన్సులు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం ఆదివాసుల జీవన విధానము, ఆచార వ్యవహారాలు, సాంస్కృతిక కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహం వార్డెన్ విజయభారతి, బంజారా సంఘం నాయకులు బానోత్ మోహన్ నాయక్, నరేష్ రాథోడ్, సునీల్ రాథోడ్ ,తో పాటు విద్యార్థినిలు, తదితరులు, పాల్గొన్నారు.

ఎంజిఎంలో దారుణం..

వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో కుక్కల బెడద రోజురోజుకీ పెరిగిపోతోంది. వీ ధికుక్కలు చిన్నారుల పాలిట మృత్యుదేవతలుగా మారుతున్నాయి. తాజాగా శుక్రవారం రాత్రి సమయంలో వరంగ ల్ ఎంజిఎం ఆసుపత్రి అత్యవసర విభాగం ఆవరణలో నాలుగు రోజుల పసికందును వీధికుక్కలు గుంపుగా పట్టుకొని లాక్కుంటూ దాడి చేసి చెవులు, తల భాగంలో కర్కశంగా కొరుకుతుంటే ఆస్పత్రి సెంట్రల్ ప్రొటెక్షన్ ఫోర్స్ స్టేషన్ కానిస్టేబుల్ చూసి పసికందును కాపాడే ప్రయత్నం చేశారు. అప్పటికే పసికందు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పసికందు మృతి చెందిన ఘటన ఆస్పత్రిలోని స్థానికులు అందరి మనసులను కలచివేసింది. మృతి చెందిన పసికందును కుక్కలు లాక్కొచ్చాయా? మృతి చెందిన శిశువు ఆడనా, మగనా.. అనేది తెలియరావడం లేదు. పసికందును సగం తినడంతో గుర్తుపట్టడం కష్టంగా ఉంది. ప్రాణంతోనే ఉన్న పసికందుపై దాడి చేసి చంపేశాయా..! పసికందు తల్లిదండ్రులు ఎవరు? ఈ శిశువును ఎక్కడి నుండి తీసుకొచ్చాయి.

ఘనంగా ప్రపంచం ఆదివాసి దినోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మానిక్ బండార్ గ్రామంతో పాటు, మాక్లూర్ కేంద్రంలో ఆదివాసి నాయకపోడు కులస్తులు ప్రపంచం ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. మానిక్ బండార్ కూడలిలో గల నాయకపోడు (నాకేపోడు) కులస్తులు కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి, నాయకపోడు జెండా ఎగురవేశారు. జై కొమరజం భీమ్ అంటూ నినాదాలు చేశారు. మాణికబండార్ లో మాక్లూర్ మండల నాయకపోడు (నాకేపోడు) ప్రధాన కార్యదర్శి మాజీ మండల అధ్యక్షులు ఆకులరవి, గ్రామపెద్దలు మంచిప్ప భూపతి, చేపూర్ నవీన్, చేపూర్ మహేష్, సుంకరి శ్రీను, ఎర్రోళ్ల శ్రీను, మాక్లూర్ కేంద్రములో భీమన్నా నాయకపోడు యూత్ సభ్యులు ప్రశాంత్, వెంకటరమణ, ప్రవీణ్, సుమన్, సందీప్, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 10-08-2024
4

చెట్లు నాటుదాం..పచ్చదనాన్ని పెంచుదాం..

స్వచ్ఛమైన గాలి పీల్చుకుందాం - ఆరోగ్యం గా ఉందాం...

కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం లో భాగంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పాపమ్మబస్తీలో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు జి.ఎచ్.ఎం.సి అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లతో కలిసి మొక్కలు నాటి, కాలనీ వారికి మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. కార్పొరేటర్ మాట్లాడుతూ మానవాళి మనుగడకు మొక్కలు శ్రీరామ రక్ష అని, సమస్త జీవ కోటికి ప్రాణధారం మొక్కలు అని, అడవుల శాతం పెంచే లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి–వాటిని కాపాడాలని అన్నారు. ఖాళీ స్థలాలు, రోడ్లకు ఇరువైపులా, అన్ని రకాల అనువైన ప్రదేశాలను గుర్తించి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. మన భావితరాల బాగుండాలంటే ప్రకృతిని కాపాడి పచ్చదనాన్ని వారికి బహుమతిగా అందించాలని తెలియచేసారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటడం తో పాటు సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలని అన్నారు. కార్యక్రమంలో జి.ఎచ్.ఎం.సి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, ఆర్.పి లు, సమాఖ్య లీడర్లు, మహిళా సంఘాల సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

దళిత మహిళ పై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన డిఐని విధుల నుండి తొలగించాలి

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఎస్పీ పార్టీ అధ్యక్షులు గ్యార మల్లేష్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

షాద్ నగర్ లో దళిత మహిళ సునీత పై థర్డ్ డిగ్రీ ప్రయోగించి చిత్రహింసలకు గురిచేసి దళిత జాతిని అవమానించిన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డిని తక్షణమే విధుల నుంచి తొలగించాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఎస్పీ పార్టీ అధ్యక్షులు గ్యార మల్లేష్ డిమాండ్ చేశారు.బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పిలుపునందుకొని బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్వర్యంలో ఎల్బీనగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర శుక్రవారం నిరసన ర్యాలీ ధర్నా కార్యక్రమాన్ని భారీ ఎత్తున చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ మాట్లాడుతూ షాద్ నగర్ పట్టణంలో అట్టడుగు వర్గంగా ఉన్న ఒక దళిత సామాజిక వర్గపు మహిళా సునీత పై థర్డ్ డిగ్రీ ప్రయోగించి చిత్రహింసలకు గురిచేయడం అనాగరిక చర్యగా ఆయన అభివర్ణించారు.సభ్యసమాజం సిగ్గుపడేలా దళిత మహిళను వివస్త్రను చేసి భర్త కొడుకు ఎదుట బట్టలు విప్పి లాగు తొడిగి వివస్త్రను చేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించిన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామిరెడ్డిని వెంటనే విధుల నుండి శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేశారు.ఇంత దారుణం జరిగినా ప్రభుత్వం స్పందించక పోవడం సదరు అధికారి పై చర్యలు తీసుకోకపోవడం కుల దొర అహంకారానికి నిదర్శనమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం శేఖర్ మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఒక దళిత మహిళ పై పోలీస్ లాకప్ లో దాడి అనేది నిరంకుశ కుల వాదానికి నిదర్శనం ఆవేదన వ్యక్తం చేశారు.అగ్రవర్ణాల స్త్రీల పై దాడి జరిగితే ప్రభుత్వం అధికారులు ఇదే విధంగా స్పందిస్తారా? అంటూ ప్రశ్నించారు. ప్రజాసంఘాలు (ఎస్సీ ఎస్టీ) ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేలు ఎంపీలు ఇప్పటికీ నోరు విప్పక పోవడం సిగ్గు చేటని.ఈ సంఘటన పై కనీసం ఉప ముఖ్యమంత్రి స్పీకర్ స్పందించక పోవడం హేయమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంలో దళిత మహిళకు న్యాయం చేయాలని లేని పక్షంలో రాష్ట్ర డీజీపీ,దళిత ఎమ్మెల్యేల ఎంపీల ఇళ్ళను కార్యాలయాలను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వొకేట్ నిషాని రామచంద్రం, గుండెల ధర్మేందర్, రాష్ట్ర కార్యదర్శులు

గ్యార జగన్ , దయాకరన్ మౌర్య , జిల్లా అధ్యక్షులు పానుగంటి ప్రవీణ్, జిల్లా ఇన్చార్జీ పల్లాటి రాములు, జిల్లా మహిళా కన్వీనర్ కంబాల పల్లి శాంత, మండల అధ్యక్షులు చిత్రం కృష్ణ, మచ్చ మహేందర్, పల్లాటి రాజు, గుండె శ్రీనివాస్, మున్సిపాలిటీల అధ్యక్షులు బంగారిగల్ల మహేందర్, గట్టు నరసింహా, సోమయ్య, వద్దిగల్ల బాబు, పట్నం రమేష్ కురుమ, జంతుక సైదులు, చెక్క రంజిత్, నెమలి సత్యం, గ్యార మహేష్, చెరుకూరి శంకర్ నాయకులు పాల్గొన్నారు.

'స్వచ్ఛదనం - పచ్చదనం'లో మొక్కలు

నాటి మొక్కలు పంపిణి చేసిన ఎమ్మెల్యే కృష్ణా రావు

భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే ఆస్తి పర్యావరణాన్ని కాపాడటం : కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

"స్వచ్ఛదనం – పచ్చదనం" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్పల్లి నల్లచెరువు దగ్గర మొక్కలు నాటి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే ఆస్తి పర్యావరణాన్ని కాపాడటమే అని, ప్రతి ఒక్కరు చెట్లు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, సంతోష్, ప్రభాకర్ , తదితరులు పాల్గొన్నారు..

జెఎన్టిహెచ్ విశ్వవిద్యాలయంలో

ఘనంగా తీజ్ మొదటి రోజు ఘంవు

గాళేరో(గోధుమలు నానబెట్టుట)కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

భారత రాష్ట్రం లో మొట్ట మొదటి సాంకేతిక విశ్వవిద్యాలయం లో బంజారా విద్యార్థి సంఘం ఆధ్వర్యం లో బంజారా యువతుల ఆధ్యాత్మిక పండుగైన "తీజ్ ఉత్సవం, ప్రకృతి ప్రేమిస్తూ బంజారా యువతులు తొమ్మిది రోజులు నిష్టగా మేరామ యడి ను సేవలాల్ మహారాజ్ పూజిస్తూ ఉపవాస దీక్షను చేపడుతూ ఇంతటి విశిష్ట కలిగిన ఉత్సాహము. తీజ్ ఉత్సవం లో బాగంగా మొదటి రోజు అయిన ఘంవు గాళేరో(గోధుమలు నానబెట్టుట) తీజ్ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసంలో సంప్రదాయబద్ధంగా జరుపుకొనే ఈ ఉత్సవంలో వర్సిటీ బంజారా విద్యార్థినిలు,విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు. తమ సంస్కృతి, సంప్రదాయం ఉట్టిపడేలా వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఎన్టీయూహెచ్ అడ్మిషన్స్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ సైదా నాయక్ వచ్చి తీజ్ ఉత్సవాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా బంజారా విద్యార్థి సంఘం పూర్వాధ్యక్షులు ఉత్సవ కమిటీ బాధ్యులు ధరావత్ నరేందర్ నాయక్ లాకావత్ భాను ప్రకాష్ నాయక్ పాల్గొని టీ ఉత్సవ నిర్వహణ విశిష్టత గూర్చి బంజారా యువతీ యువకులకు తెలిపారు ఈ కార్యక్రమంలో బంజారా విద్యార్థులు ఆచార్యులు పాల్గొన్నారు తీజ్ ఉత్సవము 8 నుండి 16వ తేదీ, వరకు నిర్వహిస్తున్నాము తీజ్ నిమజ్జన మహోత్సవానికి గిరిజన ప్రముఖులు విద్యావంతులు పెద్ద ఎత్తున రావాలని బంజారా విద్యార్థులు సంఘం అధ్యక్షులు ధరావత్ వినోద్ నాయక్ తెలిపారు ఈ కార్యక్రమంలో బంజారా యువతులు లకావత్ లైలా ,ప్రణీత, భానోత్ అనూష, గుగులోత్ వర్షిని, కళ్యాణి ,విద్యార్థి సంఘం నాయకులు ఆకాష్, యాకూబ్ 'సురేష్ ,సింహాద్రి ,శ్రీకాంత్ భరద్వాజ్ ,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

సంబరాల్లో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని చంద్రుగొండ మండల వ్యాప్తంగా ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. శుక్రవారం చంద్రుగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల్లో ఆదివాసి సంఘం నాయకులు ఆదివాసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజ్యాంగంలో పొందుపరిచిన ఆదివాసి చట్టాలను పాలకులు పగడ్బందీగా అమలు చేయాలని. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో 100% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని ఆదివాసీలకు శుభాకాంక్షలు తెలిపారు.

వన మహోత్సవంలో జిల్లా ప్రజలు భాగస్వామ్యం కావాలి

- జిల్లా లో 34 లక్షల మొక్కలు నటడమే లక్ష్యం
- ఈ రోజు రెండు లక్షలు మొక్కలు నాటేలా ప్రణాళిక
- ఇంటింటికి మొక్కల పంపిణీ చేయాలి
- చెట్లను నాటి పరిరక్షిస్తేనే - ప్రకృతిని రక్షించినట్లు
- భవిష్యత్ తరాల కోసం చెట్ల నాటాలి రక్షించాలి
- అంటూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- స్వచ్ఛదనం -పచ్చదనం లోని వన మహోత్సవ ముగింపు కార్యక్రమంలో
- ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

తూప్రాన్ మండలం లోని ఇస్లాంపూర్, మల్కాపూర్, తూప్రాన్ పట్టణం లో శుక్రవారం స్వచ్ఛదనం– పచ్చదనం లోని వన మహోత్సవ ముగింపు కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆయా గ్రామాల్లో మొక్కలు నాటారు. పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. గ్రామాల్లోని పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వన మహోత్సవంలో మెదక్ జిల్లా ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు. జిల్లాలో 34 లక్షల మొక్కలు నాటేలా లక్ష్యంగా పెట్టుకున్నామని అందులో 80 శాతం లక్షల మొక్కలు నాటారని మిగిలిన మొక్కలు నాటే కార్యక్రమం కూడా కొనసాగుతుందన్నారు. స్వచ్ఛదనం– పచ్చదనం ముగింపులో భాగంగా ఈరోజు రెండు లక్షలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఆవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా, ఇరిగేషన్ స్థలాలలో, చెరువులు, నదులలో, అటవీ భూములలో మొక్కలు నాటడానికి అనువైన స్థలాలు గుర్తించి మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగిస్తున్నామన్నారు. చెట్లను నాటడమే కాకుండా, వాటిని పరిరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. భవిష్యత్ తరాల కోసం చెట్లనాటి వాటిని పరిరక్షిస్తే ప్రకృతిని పరిరక్షించినట్లుగా ఆయన పేర్కొన్నారు. మన మహోత్సవ కార్యక్రమంలో జిల్లా ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలాన్నారు.పారిశుద్ధ్య నిర్వహణ పచ్చధనం పెంపు లక్ష్యాలతో ప్రభుత్వం ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు పాటించాలని, ఇంట్లోని పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్హౌస్తువుల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని, ఇల్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా మన ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుతామో అదే విధంగా మన గ్రామాన్ని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలాన్నారు.విద్యుత్ లైన్లు, త్రాగునీటి సరఫరా పైప్ లైన్లకు దూరంగా అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు నాటాలని కలెక్టర్ సూచించారు.స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో మంచి ఫలితాలు సాధించాలన్నారు.అంటు వ్యాధులు ప్రబలకుండా మన చుట్టూ ఉండే పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని సూచించారు.నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాలను క్రమం తప్పకుండా చేయాలన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి స్థాయిలో తగ్గించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పారిశుధ్య నిర్వహణ పై ప్రజలకుఅవగాహన కల్పించాలని సూచించారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం ద్వారా ఆరోగ్య మెదక్ జిల్లా సాధ్యమవుతుందని ఆ దిశగా మనమంతా కృషి చేయాలన్నారు. పాఠశాల విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. విద్యార్థులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి కలెక్టర్ విద్యార్థుల్ని ఉపాధ్యాయుని అభినందించారు. ఈ కార్యక్రమంలో, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, జిల్లా అటవీ అధికారి రవికుమార్, డి ఆర్ డి ఏ శ్రీనివాసరావు, తూప్రాన్ ఆర్ డి ఓ జయ చంద్రారెడ్డి , జిల్లా విద్యా అధికారి రాధా కిషన్ , గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి,తూప్రాన్ మున్సిపల్ చైర్మన్,మున్సిపల్ కమిషనర్, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

స్వచ్ఛదనం- పచ్చదనంలో భాగంగా

తులసి మొక్కల పంపిణీ

కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేరిలింగంపల్లి నియోజక వర్గం 122 వివేకానంద నగర్ డివిజన్ లో వెంకటేశ్వర్ నగర్ 33, 34, 35 బ్లాక్ లలో స్వచ్ఛదనం– పచ్చదనం కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘము నాయకులు, డివిజన్ నాయకులతో కలిసి ఇంటి ఇంటికి తిరుగుతూ స్థానిక సమస్యలు తెలుసుకొని వెంటనే సమస్యల పరిష్కరించాలని అధికారులకు తెలిపి హనుమాన్ టెంపుల్ పిజిఆర్ ఫంక్షన్ హాల్ నందు సంతోషిమాత టెంపుల్ వెంకటేశ్వర నగర్ 34 బ్లాక్ నందు శ్రావణమాస మొదటి శుక్రవారం, నాగుల పంచమి సందర్భంగా, తులసి మొక్కలను భక్తులకు పంపిణీ చేసిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వాళ్ళ ఇంటి పరిసరాల్లో వాళ్ళ కాలనీలో పరిసరాల్లో శుభ్రత పాటిస్తూ పర్యావరణాన్ని పెంచుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ వాయిద్ అలీ ,శానిటేషన్ జవాన్ కుమార్, యూబీడీ దివ్య ,ఏంటా మాలజీ సిబ్బంది, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు డివిజన్ నాయకులు ఆంజనేయులు, బాబు, అనిల్, లక్ష్మణ్, కొండలరావు, ఎర్ర లక్ష్మయ్య, లక్ష్మీనరసయ్య, వాసు, రమేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను వదిలేసి షేట్టర్‌లను కూలుస్తారా..!

- తూతు మంత్రం గా కూల్చివేతలు
- కొండను తోవ్వి ఎలుకను పట్టినట్టు ఉంది ఎఈ సాయి ప్రసాద్ పనీ తీరు..
- కొత్తగా ఏర్పడిన కోర్టు
- అనుకోని వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు..
- అక్రమంగా రోడ్డు ను సైతం ఆక్రమించి నిర్మిస్తున్న భవనాలపై ఎందుకు కూల్చివేతలు చేపట్టలేదు.?

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి:

జీ హెచ్ ఎం సి మూసాపేట్ 23 సర్కిల్ పరిదిలో 115 బాలాజీ నగర్ డివిజన్ అంబేద్కర్ వీకర్ సెక్షన్ కాలనీలో 120 గజాల స్థలం లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ విషయమై అధికారులకు ఫిర్యాదు చేయగా ఎఈ సాయి ప్రసాద్ జిహెచ్ఎంసి స్పెషల్ టీం అక్కడికి చేరుకొని అక్రమంగా నిర్మిస్తున్న షేట్టర్లను కూల్చివేతలు చేపట్టారు. ఎలాంటి అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాలను వదిలేసి కేవలం షేట్టర్ లను కూల్చడం ఏంటని, అక్రమంగా రోడ్డు ను సైతం ఆక్రమించి నిర్మిస్తున్న భవనాలపై ఎందుకు కూల్చివేతలు చేపట్టలేదు? పేదలకు 60 గజాల స్థలం లో నివాసం ఉండడం కోసం స్థలాన్ని అందిస్తే వాటిని ఒక బిల్డర్ సొంత స్వలాభం కోసం 60, 60 గజాల స్థలాన్ని కలుపుకొని 120 గజాల స్థలం లో భారీ నిర్మాణాలు చేపట్టిన వాటిని వదిలేసారు? అంటి అంటనట్టు చూసి చూడనట్టు అధికారుల తీరు పై ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అదే ప్రాంతంలో కొత్తగా కోర్టు ఏర్పడుతున్న సందర్భంగా బిల్డర్లు తమ చేతివాటం చూపిస్తున్నారు. అధికారులకు మూటలు అప్పజెప్పి యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతూ అటు ప్రజలకు ఎన్నో ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అధికారులు ఇప్పటికైన స్పందించి అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు...

భక్తి శ్రద్ధలతో నాగుల పంచమి...

పుట్టల వద్దకు పోటెత్తిన భక్తులు...
ప్రత్యేక పూజలు నిర్వహించిన మహిళలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

శ్రావణమాసం శుక్లపక్షంలో వచ్చే పంచమి రోజున నాగుల పంచమి వేడుకలను హిందువులు ఎంతో ఘనంగా నిర్వహించు కుంటారు. ఈపర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఎడపల్లి మండలంలో నాగుల పంచమి వేడుకలను మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే నాగదేవతకు పుట్టలో పాలు పోసేందుకు మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున మండలంలో ఆయా కాలనీలలో వెలసిన పుట్టల వద్దకు పాలు, నైవేద్యంతో బారులు తీరారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ... శ్రావణమాసంలో వర్షాలు ప్రారంభమైనందున వర్షాలు ఎక్కువగా కురిసి పాములు ఎక్కువగా సంచరించడం జరుగుతుందని ఈ సమయంలో ప్రజలందరూ సుఖంగా ఉండాలని, కుటుంబ సభ్యులను నాగదేవత కాపాడాలని పుట్టలో పాలు పోసి భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో పుట్టల వద్ద పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వెండి, రాగితో చేసిన నాగ పడగలను పూజించడం వల్ల సర్ప దోషాలు తొలగుతాయని నమ్మకంతో మండలంలోని అన్ని ప్రాంతాలలో భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో పుట్టలో పాలు పోసి పూజలు నిర్వహించారు. అలాగే మిగిలిన పాలతో తమ అన్నతములకు కండ్లు కడగడం ఆచారంగా వస్తోందని మహిళలు తెలిపారు.

జాతీయ జండా గద్దె నిర్మాణానికి భూమి పూజ...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏకచక్ర తిరంగ సేవ సమితి ఆధ్వర్యంలో జాతీయ జండా గద్దె నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి విచ్చేసి 101అడుగుల పొడవు జాతీయ జెండా ఏర్పాటు కొరకు గద్దె నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏకచక్ర తిరంగ సమితి అధ్యక్షుడు అంకు మహేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే, మున్సిపల్ ఆమోదంతో జాతీయ జండా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆగష్టు నెల 15న నూతన జండా ఆవిష్కరించాల్సి ఉండగా వర్షాల ప్రభావంతో సెప్టెంబర్ 5న జాతీయ పతాకం ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ గంగాశంకర్, సీనియర్ నాయకులు దాము, కౌన్సిలర్లు శ్రీకాంత్ గౌడ్, పిట్ల సత్యం, మీర్ నజీర్ అలీ, ఇమ్రాన్, ఏక చక్ర సేవాసమితి సభ్యులు, డ్రైవర్స్ యూనియన్ సభ్యులు,నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

న్యాయవాదులకు రక్షణ చట్టాలు కావాలంటూ మానవ హక్కుల కమిషన్‌లో కేసు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

జనగాం జిల్లాలో న్యాయవాద దంపతులపై జరిగిన దాడికి నిరసనగా రెండు రోజుల నుండి అన్ని కోర్టులలో న్యాయవాదులు విధులను బహిష్కరించి న్యాయవాదులకు రక్షణ చట్టాలు కావాలని నిరసన తెలియజేస్తున్నారు. అందులో భాగంగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ పోరం పర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి బోనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కంటెస్టెంట్ ఎంపీ అభ్యర్థి చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ను ఆశ్రయించి న్యాయవాదులకు రక్షణ చట్టాలు రావాలని చెప్పేసి మానవ హక్కుల కమిషన్ లో కేసు ఫైల్ చేయడం జరిగింది ఈ సందర్భంగా నర్రి స్వామి న్యాయవాది మాట్లాడుతూ మా యొక్క పోరాటం న్యాయవాదులకు రక్షణ చట్టాలు వచ్చేవరకు ఉంటుందని తెలియజేశారు కొంతమంది న్యాయవాదుల మీద జరిగినది దాడులు తెలుస్తున్నవి అనేకమంది న్యాయవాదుల మీద ఏదో విధంగా ఒకవైపు కక్షిదారులు మరొకవైపు పోలీసులు అదేవిధంగా అనేకమంది అనేక విధాలుగా దాడులు చేస్తూ ఉన్నారు. కాబట్టి న్యాయవాదుల పైన జరిగేటటువంటి దాడులపైన సమగ్రమైన దర్యాప్తు జరిపించి రక్షణ చట్టాలు ఏర్పడవలసినటువంటి ఆవశ్యకతను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని మానవ హక్కుల కమిషన్ ని ఈరోజు ఆశ్రయించి కేసు ఫైల్ చేయడం జరిగిందని తెలియజేశారు

స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న జిహెచ్ఎంసి సిబ్బంది

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జిహెచ్ఎంసి ఎస్ ఎఫ్ ఏ రాకేష్ ఆధ్వర్యంలో శుక్రవారం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని విజయనగర్ కాలనీలో జిహెచ్ఎంసి సిబ్బంది ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ వర్షాలు విరివిగా కురవాలన్నా, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుం బిగించి మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జవాన్ శ్రీనివాసరావు, కాలనీ ప్రెసిడెంట్ కడారి యాదగిరి, జిహెచ్ఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్ మెట్ నుండి జేబీఎస్‌కు నూతనంగా మెట్రో డీలక్స్ సర్వీస్ ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

హయత్ నగర్ బస్ డిపో 1 నుండి అబ్దుల్లాపూర్మెట్ (రామోజీ ఫిలిం సిటీ) నుండి హయత్ నగర్ ఎల్బీనగర్ నాగోల్ ఉప్పల్ రింగ్ రోడ్ సికింద్రాబాద్ మీదుగా జూబ్లీ బస్ స్టేషన్ వరకు 290 యు/ఎఫ్ నూతన మెట్రో డీలక్స్ సర్వీస్ ప్రారంభిస్తున్నట్లు హయత్ నగర్ డిపో డిఎం విజయ్ తెలిపారు. అత్యాధునిక హంగులతో అందరికీ అందుబాటు చార్జీలతో నూతన మెట్రో డీలక్స్ సర్వీసును ప్రారంభించడం జరిగిందని మొదటి బస్సు హయత్ నగర్ నుండి ఉదయం 4:00 గంటలకు చివరి బస్సు సాయంత్రం 7:15 నిమిషాల వరకు, జూబ్లీ బస్ స్టేషన్ నుండి మొదటి బస్సు ఉదయం 5:10 నుండి చివరి బస్సు సాయంత్రం 6:35 నిమిషాల వరకు ఉంటాయని,ఈ అవకాశాన్ని ప్రయాణికులందరూ వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

ఎడపల్లి మండలంలో ఉచిత ఆవుపాల పంపిణీ...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నాగుల పంచమి పండగ సందర్భంగా ఇందూరు గోసేవా సమితి, గోకుల్ గోసేవా సమితి నిజామాబాద్, పతంజలి యోగా కేంద్రం జాన్కంపేట్ ఆధ్వర్యంలో ఉచిత ఆవుపాల పంపిణీ కొనసాగింది. ఈమేరకు ఎడపల్లి మండలంలోని జానకంపెట్ గ్రామంలో ఇందూరు గోసేవా సమితి, గోకుల్ గోసేవా సమితి, పతంజలి యోగా కేంద్రం జాన్కంపేట్ సభ్యులు గ్రామస్తులకు ఉచితంగా ఆవుపాలను పంపిణీ చేశారు. నాగుల పంచమి పండగ పురస్కరించుకుని ప్రతీ సంవత్సరం ప్రజలకు ఉచితంగా ఆవుపాలను పంపిణీ చేయడం జరుగుతుందని సభ్యులు పేర్కొన్నారు. అలాగే పోచారం, ఠాణాకలాన్, ఎడపల్లి తదితర గ్రామాల్లో ఆయా గ్రామాల యువకులు ఉచితంగా ఆవుపాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

స్వచ్ఛదనం-పచ్చదనంతో భాగంగా మొక్కలు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ఆరోగ్యకర జీవనాల కోసం ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ అర్బన్ శాసన సభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, మేయర్ దండు నీతూకిరణ్ తో కలిసి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం చంద్రశేఖర్ కాలనీలో పర్యటించారు. స్థానిక కమ్యూనిటీ హాల్ ఆవరణలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. కాలనీలో ఇంటింటికి తిరుగుతూ మొక్కలు పంపిణీ చేశారు. పరిసరాలను పరిశీలిస్తూ, అక్కడక్కడా చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు పెరిగి ఉండడాన్ని గమనించిన కలెక్టర్ పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హితవు పలికారు. అప్పుడే విషజ్వరాలు, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల బారి నుండి కాపాడుకోగల్గుతారని అన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువ ఆస్కారం ఉన్నందున, పరిసరాల పరిశుభ్రతకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఇళ్ల ఆవరణలో విరివిగా మొక్కలు నాటే పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. దోమల నివారణ కోసం క్రమం తప్పకుండా ఫాగింగ్ జరిపించాలని, ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా జరిగేలా చూడాలని నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించారు. కుళాయి గుతలను పూడ్చివేయాలని, నివాస గృహాల నడుమ మురుగు జలాలు నిలువ ఉండకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ప్రస్తావించగా, వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, అదనపు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ తదితరులు ఉన్నారు.

సంతాన నాగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని పలు అలయాలతో పాటు ఏకచక్ర నగర్ లో గల సంతాన నాగమ్మ ఆలయంలో శుక్రవారం నాగుల పంచమి వేడుకలను పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్టలో పాలు పోసి నైవేద్యంగా సమర్పించారు. ఉపవాస దీక్షలు ఆచరించిన మహిళలు పుట్ట వద్ద వెండి నాగులను సమర్పించుకొని తమ మొక్కులను చెల్లించుకున్నారు. అందరూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో నాగదేవతను వేడుకున్నారు. ఆలయ నిర్వాహకులు అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి వ్యాపారవేత్త గుమ్ముల శంకర్ రెడ్డి తన వంతు సహాయం అందించారని,ఆలయానికి ప్రధాన గేటును చేయిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఆలయ కమిటీ తరపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో వనమహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవంలో భాగంగా స్వచ్ఛదనం పచ్చదనం నినాదంతో డిచ్ పల్లి మండలంలో రాంపూర్ డి గ్రామంలో గల ప్రభుత్వ, రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్తంగా నిర్వహించ తలచిన వృద్ధాశ్రమంలో మొక్కలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సాయా గౌడ్, జిల్లా మహిళా శిశు సంక్షామ అధికారిని రసూల్ బీ, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బుస్స ఆంజనేయులు, పవర్ గ్రిడ్ అధికారి ప్రభాకర్, రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్, కార్యదర్శి గోక అరుణ్ బాబు, డివిజన్ చైర్మన్ డాక్టర్ శ్రీశైలం, మెడికల్ ఆఫీసర్ రాజేష్, డిచ్ పల్లి మండల ప్రత్యేకాధికారి యోహాన్, ఎం డి ఓ, ఎం పి ఓ, ఏ పి ఓ, టెక్నికల్ అధికారిని అరుంధతి, మండల అధికారులు, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త. మెండోరా

పోచంపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల /కళాశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించినారు.ఈ సందర్భంగా విద్యార్థులకు మానవ జీవితంలో ఆరోగ్యము.బాగుంటే అన్ని పనులు కొనసాగుతాయని నేటి సీజన్లో వచ్చే వ్యాధులు మలేరియా. టైఫాయిడ్.దగ్గు జలుబు వ్యాధులనుండి జాగ్రత్త ఉండాలని డాక్టర్ రాకేష్ విద్యార్థులకు తెలిపినారు.అత్యవసర పరిస్థితిలో సమీప వైద్యశాలను సంప్రదించలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పోచంపాడు కళాశాల ప్రిన్సిపాల్ గోదావరి వైద్యశాల సిబ్బంది మల్టీపర్పస్ హెల్త్ వర్కర్.మరియ స్వరూప మలేరియా యూనిటీ అధికారి మురళి కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ఘనంగా ప్రపంచం ఆదివాసి దినోత్సవం.

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మానిక్ బండార్ గ్రామంతో పాటు, మాక్లూర్ కేంద్రములో ఆదివాసి నాయకపోడు కులస్తులు ప్రపంచం ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు.మానిక్ బండార్ కూడలిలో గల నాయకపోడు (నాకేపోడు) కులస్తులు కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి, నాయకపోడు జెండా ఎగురవేశారు. జై కొమరజం భీమ్ అంటూ నినాదాలు చేశారు. మాణికబండార్ లో మాక్లూర్ మండల నాయకపోడు (నాకేపోడు) ప్రధాన కార్యదర్శి మాజీ మండల అధ్యక్షులు ఆకులరవి, గ్రామపెద్దలు మంచిప్ప భూపతి, చేపూర్ నవీన్, చేపూర్ మహేష్,సుంకరి శ్రీను, ఎర్రోళ్ల శ్రీను, మాక్లూర్ కేంద్రములో భీమన్నా నాయకపోడు యూత్ సభ్యులు ప్రశాంత్, వెంకటరమణ, ప్రవీణ్, సుమన్, సందీప్, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నేషనల్ యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ భవన్ లో జిల్లా అధ్యక్షుడు విక్కీ యాదవ్ యువజన కాంగ్రెస్ జండా ఆవిష్కరించారు.అంతరం ఆయన మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ వల్ల ఒక సామాన్య కార్యకర్త కూడా ఎన్నికల ద్వారా జాతీయ స్తాయిలో గుర్తింపు పొందే అవకాశం కేవలం యువజన కాంగ్రెస్ మాత్రమే కల్పిస్తుంది అని, ప్రభుత్వ ఏర్పాటులో యువజన కాంగ్రెస్ ముఖ్య పాత్ర పోషించిందని అన్నారు.ఈ విషయంలో కార్యకర్తల కష్టం చాలా ఉందని,రానున్న రోజుల్లో అందరికీ సముచిత న్యాయం జరిగేలా పార్టీ నిర్ణయాలు ఉంటాయని ఆయన అన్నారు. రేపటి నుంచి యువజన కాంగ్రెస్ ఎన్నికలు మొదలు కానున్న సందర్భంలో రాష్ట్రంలోనే అత్యధిక సభ్యత్యాలు మన జిల్లాలో నమోదు కావాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు ప్రీతం, జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దసీర్,జిల్లా అధ్యక్ష అభ్యర్థి విపుల్ గౌడ్,ప్రధాన కార్యదర్శి అభ్యర్థలు ఇర్ఫాన్, నరేందర్, శుభం పాల్గొన్నారు.

ఎడపల్లి లో ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ యువజన దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఏడపల్లి మండలం కేంద్రంలోని నయాబాద్ మంగల్పాడ్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ యువ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జెండాను ఎగరవేశారు. టపాకాయలు కాలుస్తూ స్వీట్లు పంచుకొని ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం రైతుబంధు కామాప్పకు శాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బోధన్ అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ ఫారాన్ మాజీ సర్పంచ్ శంకర్ నాయుడు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బంజ కామప్ప, మైనారిటీ మండల ప్రెసిడెంట్ మస్తాన్,గ్రామ అధ్యక్షుడు నవీన్,రత్నాకర్, బొబ్బిలి శ్రీనివాస్, సంజయ్, రెంజల్ మండల ప్రెసిడెంట్ సోహెబ్ రంజిత్, రూపేష్, పురం వెంకట్,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

ట్రెజరరీ ఏటీవో గా సంధ్యా రాణి

రిటైర్డ్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇటీవల జరిగిన ఉద్యోగుల బదిలీలలో కలెక్టరేట్ లోని జిల్లా ట్రెజరరీ ఆఫీసులో అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ గా సంధ్యారాణి మంచిర్యాల నుంచి నిజామాబాదుకు బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా సంధ్యా రాణికి అభినందనలు తెలుపుతూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ డివిజన్ ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ సందర్భంగా వారు ఫ్యామిలీ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపించాలని విజ్ఞప్తి చేశారు.ఏటీవో ను సన్మానించిన వారిలో నిజామాబాద్ డివిజన్ అధ్యక్షుడు శిర్ప హనుమాన్లు,కార్యదర్శి ప్రసాదరావు, కోశాధికారి రాధా కిషన్,యూనియన్ మేరీ,ప్లారెన్స్,ఈవియల్ నారాయణ, ప్రసాద్ ఉన్నారు.

బ్రిటిష్ వారిని పారద్రోలడానికి మహాత్మా గాంధీ క్విట్ ఇండియా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారు

బిజెపి ప్రభుత్వం మతాల మధ్య చిచ్చు పెడుతూ దేశ ప్రజల ఐక్యతను దెబ్బతీస్తుంది

ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహర్ బిన్ హందన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అణచివేతకు గురైన ప్రజలకు స్వాతంత్రం కల్పించి బ్రిటిష్ వారిని భారత దేశం నుంచి పారద్రోల్లడానికి మహాత్మా గాంధీ క్విట్ ఇండియా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారని ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ అన్నారు.కాంగ్రెస్ భవన్ వద్ద క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బిన్ హందన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేశ వేణు అధ్యక్షతన జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ బిన్ హందన్ మాట్లాడుతూ భారతదేశంలో బ్రిటిష్ పాలనలో అనచివేతకు గురైన ప్రజలకు స్వాతంత్రం కల్పించడానికి బ్రిటిష్ వారిని భారతదేశం నుంచి పారద్రోలడానికి మహాత్మా గాంధీ క్విట్ ఇండియా ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లారని ఆయన అన్నారు. మహాత్మ గాంధీ ప్రారంభించిన క్విట్ ఇండియా ఉద్యమం ద్వారా భారత ప్రజలకు స్వాతంత్రం లభించిందని, కానీ ప్రస్తుతం బ్రిటిష్ వారి వారసులుగా దేశంలో బిజెపి ప్రభుత్వం మతాల మధ్య చిచ్చులు పెడుతూ దేశ ప్రజల ఐక్యతను దెబ్బతీస్తుందని, స్వాతంత్ర ఉద్యమ సమయంలో దేశాన్ని సమైక్యంగా ఉంచాలని ఎందరో మహనీయులు ప్రాణ త్యాగాలు చేస్తే ప్రస్తుతం బిజెపి దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు. బిజెపి దేశభక్తి పనులు ఒక్కటి కూడా చేయకుండా దేశాన్ని నాశనం చేసే పనులు చేస్తుందని ఆయన అన్నారు. ఆనాడు బ్రిటిష్ వారిని భారతదేశం నుంచి పారద్రోలడానికి క్విట్ ఇండియా ఉద్యమం ఏ విధంగా జరిగిందో ప్రస్తుతం క్విట్ బిజెపి ఉద్యమం జరిగి బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఆలోచనతో సోనియాగాంధీ యువజన కాంగ్రెస్ ను కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశారని అన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లాలోని యువజన కాంగ్రెస్ నాయకులందరికీ యువజన కాంగ్రెస్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అంతిరెడ్డి రాజారెడ్డి, జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు వేణు రాజు, రామ్ భూపాల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ మహేష్, సేవదల్ అధ్యక్షుడు సంతోష్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రితం, వినయ్, శోభన్, అవీన్, శుభం తదితరులు పాల్గొన్నారు.

పోలీసులే క్రిమినల్ చర్యలకు పాల్పడడం హేయమైన చర్య

తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు మంథని రాజేందర్ రెడ్డి

రెండోరోజు కొనసాగిన న్యాయవాదుల ఆందోళన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

శాంతి భద్రతలను కాపాడాల్సిన పోలీసులే క్రిమినల్ చర్యలకు పాల్పడడం హేయమైన చర్యగా భావిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు మంథని రాజేందర్ రెడ్డి అభివర్ణించారు. జనగామ జిల్లా కేంద్రంలో న్యాయవాద దంపతులపై భౌతిక దాడులకు పాల్పడిన పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తు న్యాయవాదులు చేస్తున్న నిరసన, ఆందోళన శుక్రవారం రెండవ రోజు కొనసాగింది. నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర పెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా రెండు రోజులపాటు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం రోజున జిల్లాకోర్టు చౌరస్తాలో న్యాయవాదుల మానవహారంతో మానవతా విలువలు పోలీసులకు గుర్తు చేసినట్లు తెలిపారు. చట్టాన్ని రక్షించాల్సిన జనగామ పోలీసులు, చట్ట విరుద్ధంగా వ్యవహరించడం క్షమించరాని నేరమని జగన్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజానికి ఆదర్శప్రాయంగా ఉండాల్సిన పోలీసులే క్రిమినల్ చర్యలకు పాల్పడడం హేయమైన చర్యగా అభివర్ణించారు. జనగామ లోని న్యాయవాదులు కోర్టు ఉత్తర్వుల మేరకే వాటి సమాచారాన్ని తెలియజేయడానికి వెళ్లారని కానీ పోలీసులు రాక్షసుల వలే వ్యవహరించడం వారి నేరమయ వ్యవహారశైలిని తెలియజేస్తుందని అన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో బార్ ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, కార్యదర్శి సురేష్ దొన్పల్, కోశాధికారి దీపక్, న్యాయవాదులు రజిత, శ్రీధర్, గైక్వాడ్, సుదర్శన్ రావు, సాయిలు, మానిక్ రాజు, వినయ్ కుమార్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

యుద్ధాల వల్ల కలిగే ఆర్థిక ప్రాణ నష్టాలను అరికట్టడం చాలా అవసరం

రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు తులసీదాస్ పటేల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

యుద్ధాల వల్ల కలిగే ఆర్థిక, ప్రాణ, వాతావరణ నష్టాలను అరికట్టడం చాలా ప్రాముఖ్యమని రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ మాజీ అధ్యక్షుడు తులసీదాస్ పటేల్ అన్నారు. ప్రపంచ నాగసాకి దినోత్సవాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో స్థానిక శివాజీ నగర్ లోని శ్రీ నూతన వైశ్య పాఠశాలలో హై స్కూల్ విద్యార్థులకు "శాంతి సామరస్యం" అనే అంశంపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. క్లబ్ ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ మాజీ అధ్యక్షుడు తులసీదాస్ పటేల్ హాజరై విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచంలో జరిగే యుద్ధాల వల్ల ఆర్థిక, ప్రాణ, వాతావరణ నష్టాలు అనేక రకాలుగా జరుగుతాయని, వీటిని అరికట్టడం చాలా ముఖ్యమని, అందరూ శాంతియుతంగా పరిష్కారాలు జరుపుకోవాలని అన్నారు. తధనుగుణంగా అందరి జీవితాలకు శ్రేయస్కరమని తెలిపారు. ప్రపంచ యుద్ధంలో దాదాపు కొన్ని లక్షల మంది తమ జీవితాలను కోల్పోతే మరి కొంతమంది అంగవైకల్యాలతో బాధపడ్డారని తెలిపారు. ఇందులో భాగంగా నిర్వహించిన ఉపన్యాస వ్యాసరచన పోటీల లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పాలకవర్గ ప్రధాన కార్యదర్శి శివప్రసాద్ గుప్తా, విద్యా కమిటీ చైర్మన్ కటకం సతీష్ కుమార్, ప్రధానోపాధ్యాయుడు బుచ్చయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత 71 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

ఎటువంటి పైరవీలు లేకుండా సాధ్యమైనంత వరకు సీఎంఆర్ఎఫ్ అందేలా చేస్తా

జాప్యం జరగకుండా దరఖాస్తు చేసుకున్న నెలలోపు వచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే ధన్పాల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ పరిధిలో అర్హులైన 71 మంది లబ్ధిదారులకు లబ్ధి చేకూరిందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం పరిధిలోని అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని (చెక్కులు) నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 71 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత తన కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారిలో 71 మందికి రూ.18,19,000లు విడతగా చెక్కులు వచ్చాయన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా దరఖాస్తు చేసుకునే వారు నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అన్ని పత్రాలు అందజేస్తే సాధ్యమైనంత వరకు ప్రభుత్వం నుంచి, ముఖ్య మంత్రి సహాయ నిధి సాయం అందేలా తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. లబ్దిదారులకు భారం కాకుండా చెక్కుల జారీ విషయంలో జాప్యం జరగకుండా అప్లై చేసుసుకున్న నెలలోపు వచ్చేల ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, అలాగే లబ్దిదారులకు అప్లై చేసుకున్న మొత్తంలో 50% విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అనాథ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్ అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

యూఎస్ఏ కు చెందిన హెల్ప్ టు అదర్స్, జె సి ఐ అలుమ్ని క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో అనాథ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోటు బుక్స్ పంపిణీ చేశారు. ఆర్మూర్ లోని మామిడిపల్లి లో గల తపస్వి సోషల్ ఆర్గనైజేషన్ లో చదువుతున్న అనాథ పిల్లలకు జూనియర్ ఛాంబర్ ఇందూర్ అలుమ్ని క్లబ్ ఆధ్వర్యంలో దాతలు 1995 బ్యాచ్ కానిస్టేబుల్స్, హెచ్ టు ఓ ఇండియా సభ్యులు గుండు నరేష్ అందించిన స్కూల్ బ్యాగ్స్, లయన్ సుజాత సూర్యారాజ్ అందించిన నోట్ బుక్స్ తపస్వి పిల్లలకు అందచేశారు. ఇందులో భాగంగా జేవీసీ చైర్మన్ జీవీఎన్ రాజు, హెచ్2ఓ యూఎస్ఏ అధ్యక్షురాలు శ్రీలత కోరాడ దాతలను అభినందించారు. తమ సంస్థకు సహకారం అందిస్తున్నందున తపస్వి కార్యదర్శి దిలీప్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ టు ఓ ఇండియా కో ఆర్డినేటర్ విజయానంద్, డైరెక్టర్ లావణ్య, సభ్యులు ప్రశాంత్, నయన్, తపస్వి సంస్థ సభ్యులు శ్రీనివాస్, కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 10-08-2024

గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అక్రమంగా ఎండు గంజాయి సరఫరా చేస్తున్న ఓ వ్యక్తిని ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి సోమిరెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన తనిఖీల్లో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖిల్లా రోడ్డు చౌరస్తాలో షేక్ అబ్దుల్ సమద్ అనే వ్యక్తి అక్రమంగా ఎండు గంజాయి సరఫరా చేస్తున్న విషయాన్ని తెలుసుకున్నారు. ఎక్సైజ్ బృందం ఆధ్వర్యంలో అతన్ని తనిఖీ చేయగా అతని వద్ద నుంచి 455 గ్రాముల ఎండు గంజాయి, టీవీఎస్ ఎక్సెల్ మోపెడ్ వాహనాన్ని స్వాధీనం చేసుకుని అతనిని అరెస్టు చేశారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ బి. దిలీప్, ఎస్సై మల్లేష్, సిబ్బంది షబీరుద్దీన్, ప్రభాకర్, సంజయ్, దరి సింగ్ తదితరులు ఉన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం డ్రగ్స్ రహిత నిజామాబాద్ గా మార్చేందుకు ఎవరైనా అక్రమంగా గంజాయి లేదా ఏ ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్న విక్రయించిన చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు. ఇటువంటి సమాచారం ఎవరికైనా తెలిసిన పక్షంలో ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ 8712658973 నంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.

రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయండి

పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పిడిఎస్యు ఆధ్వర్యంలో ఈనెల 16 నుంచి 18 వరకు సిద్దిపేటలో నిర్వహించే రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు విజయవంతం చేయాలని పిడిఎస్ఈ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వద్ద తెలంగాణ యూనివర్సిటీ పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణ తరగతుల బ్రోచర్స్ ను విడుదల చేసారు. అనంతరం నాయకులు రాజేశ్వర్ మాట్లాడుతూ ప్రగతి శీల ప్రజాసౌమ్య విద్యార్థి సంఘం పురుడోసుకొని 50 ఏళ్లు పూర్తిచేసుకుని ఈ 50 ఏళ్ల ప్రస్థానంలో నిత్యనిర్బంధం అక్రమ అరెస్టులను, జైళ్లను ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని మరెన్నో విజయాలను సాధించిందన్నారు. నేడు విద్యారంగంలో అనేక సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్నారు. నేడు సోషల్ మీడియా కేరియారిజం వ్యక్తిగత చింతన వలన విద్యార్థుల మెదళ్లను ఆలోజింప చేయకుండా చేస్తుందన్నారు. ఈ తరుణంలో విద్యార్థుల సమిష్టి తత్వాన్ని మరింత పెంచి వారిని రాజకీయంగా, సాంస్కృతికంగా, సామాజికంగా తీర్చిదిద్దడానికి తద్వారా బలమైన విద్యార్థి పోరాటం నిర్మించడానికి, విద్య రంగ సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించుకోవడానికి ప్రగతీ శీల ప్రజసౌమ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సిద్ధిపేట జిల్లా కేంద్రంలో రాష్ట్రస్థాయి విద్య, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాము. ఈ శిక్షణ తరగతులకు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ అధ్యాపకులు డాక్టర్ దత్తహరి, యూనివర్సిటీ పి.డి.ఎస్.యూ కార్యదర్శి జయంతి, నాయకులు ప్రిన్స్, అక్షయ్, బిందు, రాకేష్, లహరి, అఖిల్,బాలాజీ, మదు, రాజేందర్,దర్శు, మహేందర్, నరేందర్, అలియాస్ పాల్గొన్నారు.

బృహత్తర పల్లె ప్రకృతి వనములో వన మహోత్సవం

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ఏడి సురేష్

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

మొక్కను నాటిన ప్రతి ఒక్కరూ వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని వ్యవసాయశాఖ ఏడి సురేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బృహత్తర పల్లె ప్రకృతి వనంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ఎంపీడీవో వెంకట రమణతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఉప్పరపల్లి గ్రామాన్ని దత్తత తీసుకోవడం జరిగిందని తెలిపారు. గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పరుచుటకు తన సహాయ సహకారాలను అందిస్తానని అన్నారు. ఈ వన మహోత్సవ కార్యక్రమంలో ఏపిఎం వేణు, ఏపీవో నాగేశ్వరరావు, ఈసీ రాజు, సీసీ గోలి కొమురయ్య, పంచాయతీ కార్యదర్శి సహజ, ఆరోగ్య ఉపకేంద్రం డాక్టర్, గ్రామైక్య సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు కట్ట రజిత, దాడి భవాని, కొమరమ్మ, అనిత, సునీత, సమత, శ్వేత, గౌతమి, స్వప్న, వివోఏ మమత, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ ను సవరించి సామాన్యులకు రాయితీలు ఇవ్వాలి

కార్పొరేట్ లకు తాకట్టు పెట్టే బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమిద్దాం

కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం సందర్భంగా వక్తల పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

దేశాన్ని, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు తాకట్టుపెట్టే బిజెపి విధానాలకు వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమిద్దమని వక్తలు పిలుపునిచ్చారు.నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ వద్ద క్విట్ ఇండియా ఉద్యమ రోజైన 9 ఆగస్టు కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ జాయింట్ ఫ్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా ఇన్చార్జి వి. ప్రభాకర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు శివ మాట్లాడుతూ.. గత నెలలో కేంద్ర ప్రభుత్వం తరఫున పార్లమెంట్ లో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఈ బడ్జెట్ కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక బడ్జెట్ గా ఉన్నదన్నారు. సామాన్యులపై 30 వేల కోట్ల రూపాయల పన్నుల భారం విధిస్తే సంపన్నులు కార్పొరేట్ లకు మాత్రం 29 వేల కోట్ల రూపాయల రాయితీలు ఇచ్చారన్నారు. గత 10 సంవత్సరాల క్రితం అధికారం లోకి వచ్చే ముందు సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలను ఊడబీకారని అన్నారు. విదేశీ కార్పొరేట్ శక్తులకు ఐదు శాతం పన్ను మినహాయింపు చేయడానికి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అటువంటి ప్రభుత్వం కొత్త ఉద్యోగాలు ఇస్తామని చెప్పడం చూస్తుంటే నేతి బీరలో నెయ్యి ఉందా అన్న చందంగా ఉంటుందన్నారు. మోడీ ప్రభుత్వం దృష్టిలో ఉడిగాలంటే పకోడీలు వేసుకోవడం, షాప్ లు పెట్టుకోవడం తప్ప మరొకటి కాదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను, ఆస్తులను కారు చౌకగా అమ్మకం పెట్టేందుకు, విదేశీ పెట్టుబడులను విచ్చలవిడిగా ఆహ్వానం పలికేందుకు ఈ బడ్జెట్ ఉన్నదన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసార్ని,గత బడ్జెట్ కేటాయింపులు మాదిరిగానే కేటాయింపులు ఉన్నాయి తప్ప అదనంగా పెంచింది ఏమి లేదని అన్నారు. మహిళా సాధికారత గురించి మాట్లాడే మోడీ ప్రభుత్వం మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు గాని, వారి ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక కేయసింపులు ఏమి లేవని అన్నారు.గిరిజనుల, దళితుల, బలహీన వర్గాల సంక్షేమానికి ఒర్గబెట్టింది ఏమీ లేదన్నారు. నాడు దేశమో ఉన్న విదేశీ పాలకులకు వ్యతిరేఖంగా ఈ దేశం విడిచి పోవాలని క్విట్ ఇండియా ఉద్యమం జరిగిందని, నేడు కూడా దేశాన్ని, వ్యవసాయ రంగాన్ని సైతం కార్పొరేట్లకు తాకట్టు పెడుతున్న కేంద్ర బిజెపిని పాలన నుంచి వెళ్లగొట్టలని పిలుపునిచ్చారు. దేశ రక్షణకు, రాజ్యాంగ రక్షణకు కంకణ బద్దులై పని చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా పని చేయడం లేదని అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో రాబోయే కాలంలో మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ బాబు, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బి. దేవారం, సారా సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు బొంబాయి గంగారం, రైతు సంఘం నాయకుడు వెంకటేష్, కంజర్ భూమయ్య, సాయి రెడ్డి, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కే. గంగాధర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకట్రాములు, రాజన్న, మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుజాత, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి విగ్నేష్, ఎస్ఎఫ్ఐ నగర నాయకులు ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనంలో మొక్కలు నాటిన మున్సిపల్ చైర్ పర్సన్ అరుణ

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో పలు ప్రాంతాలలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోతు అరుణ మొక్కలు నాటారు. శుక్రవారం వర్ధన్నపేట పురపాలక సంఘం నందు 7వ వార్డులో ప్రభుత్వ కళాశాలలో, 8వ వార్డులోని ప్రభుత్వ హాస్పిటల్ లో మున్సిపల్ చైర్ పర్సన్ అరుణ మొక్కలను నాటి, వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఇ.జోనా, వార్డు కౌన్సిలర్లు సమ్మెట సుధీర్, తోటకూరి రాజమణి, హాస్పిటల్ సూపరింటెండెంట్ రాంమూర్తి, ప్రభుత్వ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ వెంకన్న, వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ధన్ పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వర్ని చౌరస్తాలో గల జిల్లా అటవీశాఖ కార్యాలయంలో అటవీశాఖ అధికారులు నిర్వహించిన 75వ వన మహోత్సవంలో భాగంగా స్వచ్ఛధనం పచ్ఛధనం కార్యక్రమానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా అటవీశాఖ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతు పర్యావరణం అంటేనే భూమి, నీరు, గాలి, చెట్లు, జీవజంతు జాతుల రూపంలో మన చుట్టూ ఉన్న ప్రకృతి అని ఇదే మానవ మనుగడకు, అభివృద్ధికి అత్యంత అవశ్యకం అని, అటువంటి పర్యావరణం మొత్తం కాలుష్యం అవుతుందని అన్నారు. అంతేకాకుండా హిందూ సంస్కృతి ప్రకారం సౌర శక్తిని సూర్యదేవునిగా, జలాన్ని గంగాదేవిగా కొలుస్తూ చెట్లను కూడా పూజించే సంస్కృతి మన భారతదేశంలోనే ఉందని, ఔషధ గుణం ఉన్న చెట్లలోని అరటి, రావి, తులసి, మర్రి, మామిడి, వేప వంటి చెట్లు పెరట్లో పెట్టుకొని పూజించేవాళ్ళం అని చెప్పారు. కానీ నేడు వాటిని పూజించడానికి గుడికి వెళ్ళసిన పరిస్థితి ఉందని, కాలుష్య నివారణకు, పర్యావరణ పరిరక్షణకు ఆర్ఎస్ఎస్ వంటి సంస్థలు పెరుగుతున్న జనాభా, తరుగుతున్న ఉత్పాదకత మానవ జాతి మనుగడకే ప్రమాదం అని, దీని ప్రభావం పర్యావరణం పై పడుతుందని 2018 సంవత్సరం ఆగస్టు 15 నుంచి 22 వరకు దేశ రాజధాని ఢిల్లీలో 10 లక్షలకు పైగ నీడనిచ్చే, ఔషాద మొక్కలు నాటడం జరిగిందని ఆయన వివరించారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమ్మ పేరు మీద మొక్క నాటలని పిలుపునివ్వడం జరిగిందని, పట్టణాలలో నానాటికి కాలుష్యం పెరిగిపోతుందని భవిష్యత్ తరాల మన పిల్లలు బాగుండాలన్నా కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించాలన్న మొక్కలు నాటి వాటిని సంరక్షించడం అనేది చాలా ముఖ్యం అని అడవులను కాపాడుకోవలిసిన బాధ్యత, చెట్లను పెంచే బాధ్యత ప్రతి పౌరుడు తీసుకున్న రోజే మనం ఈ కాలుష్యన్ని నివారించి పర్యావరణాన్ని కాపాడు కోగాలుగుతామన్నారు. ఈ 75వ వన మహోత్సవం సందర్భంగా మనం అందరం ఒక ప్రతిజ్ఞ తీసుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని వాటి సంరక్షనను ఒక ఉద్యమంలా చేపట్టి పర్యావరణాన్ని కాపాడుదాం అని పిలుపునిచ్చారు. ధర్మో రక్షతి రక్షిత: అన్నట్లు వృక్షో రక్షతి రక్షిత : అంటే వృక్షన్ని మనము కాపాడితే వృక్షాలు మనల్ని కాపాడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ఎస్ వికాస్ మీనా, డీఎఫ్ఓ సుధాకర్, ఎఫ్ ఆర్ వో లు సంజయ్, రాధికా, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ప్రభాకర్, కార్తీక్, మఠం పవన్, పవన్ ముందడ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ప్రభుత్వంలో వాణిజ్య ఒప్పందాల మాటున అంతా అవినీతే : కొండా సురేఖ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వాణిజ్య ఒప్పందాల మాటున అంతా అవినీతి, అక్రమాలు జరిగాయని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. అందుకు నిదర్శనం ధాత్రి బయో సిలికాన్ కూడా బోగస్ కంపెనీయేనని అన్నారు. పెట్టుబడులు రావాలి రాష్ట్రం బాగుపడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన సాగుతోందని అన్నారు. కానీ బిఆర్ఎస్ నేతలు రేవంత్ తమ్ముడిపై ఆరోపణలు చేయడాన్ని మానుకోవాలని హెచ్చరించారు. గతంలో కేటీఆర్ షాడో సీఎం గా పనిచేయలేదా, పనికి రానీ మాటలు బంద్ చేయాలని గట్టిగా మంత్రి కొండా సురేఖ కౌంటర్ ఇచ్చారు. గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుము కున్నట్లుగా కేటీఆర్ వైఖరి ఉందని అన్నారు. జూబ్లీహిల్స్‌లోని మంత్రుల నివాస సముదాయంలో ఉన్న మంత్రి సురేఖ నివాసం వద్ద ఆమె శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనపై బిఆర్ఎస్ నుంచి వస్తున్న ఆరోపణలు, వ్యాఖ్యలపై స్పందిస్తూ కేటీఆర్ గతంలో

అమెరికా పర్యటన ఎందుకు చేశారని నిలదీశారు. బిఆర్ఎస్ అధికారంలో వున్నప్పుడు అడ్డగోలుగా దోచుకుందని అన్నారు. ఇప్పుడు బట్టకాల్చి మీదేసే పని చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసుకున ఎంఓయూలు అన్నీ బోగస్ కంపెనీలేనని ఆరోపించారు. కాళేశ్వరం, మిషన్ కాకతీయ, దళిత బంధు, మిషన్ భగీరథ అన్ని పథకాలు కుంభకోణాలేనని ఆరోపిస్తూ లక్షల కోట్లు దోచుకున్నారని అన్నారు. ప్రజల సొమ్మును దోచుకొని ప్రతిపక్షంలో కూర్చున్నారని మంత్రి సురేఖ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రుజువులతో మాట్లాడితే మంచిదని, అడ్డగోలుగా మాట్లాడడం మంచిది కాదని హెచ్చరించారు. రేవంత్ సర్కార్ పై చెడు ప్రచారం చేయడానికి సోషల్ మీడియాను ఏర్పాటు చేశారని అన్నారు. ఆ సోషల్ మీడియాను గాంధీ భవన్ టీమ్ ఎదుర్కుంటుందని ధీటుగా జవాబిచ్చారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 10-08-2024

బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షునిగా బైరి నాగరాజు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

వరంగల్ జిల్లా బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా బైరి నాగరాజు నియమితులయ్యారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ తెలిపారు. బైరి నాగరాజు గత 25 సంవత్సరాల నుండి బిజెపి పార్టీలో క్రియాశీలక మెంబర్ తీసుకొని, నేటి వరకు పార్టీకి చేసిన సేవలను గుర్తించి నాగరాజును నియమించామని రవి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి సహకరిం చిన జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, జిల్లా సంఘ బాధ్యులకు నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. నాగరాజు నియా మకం పట్ల నగర నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

సిసోడియాకు బెయిల్

(మొదటి పేజీ తరువాయి)..

గల ప్రాథమిక హక్కును నిరాకరించడమే అవుతుందని న్యాయమూర్తులు అన్నారు. 'ప్రస్తుత కేసులో ఫిర్యాదీ (శిసోడియా)కు సమాజంలో లోతైన మూలాలు ఉన్నాయి. ఆయన దేశం నుంచి పారిపోవడానికి గాని, విచారణ ఎదుర్కొనడానికి అందుబాటులో లేకుండా ఉండడానికి గాని అవకాశం లేదు. ఏమైనా ప్రభుత్వ ఆందోళనను పరిహరించేందుకు షరతులు విధించవచ్చు' అని బెంచ్ పేర్కొన్నది. ఆ రెండు కేసుల్లో బెయిల్ కోసం శిసోడియా దాఖలు చేసిన పిటిషన్లు కొట్టివేస్తూ ఢిల్లీ హైకోర్టు మే 21న వెలువరించిన తీర్పును బెంచ్ కొట్టివేసింది.

మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

- రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ చేపట్టాలి
- సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పు అభినందనీయం
- మాదిగలకు రాజ్యసభ సీటు కేటాయించాలి
- తెలంగాణ మాదిగ జేఏసి వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి

టైమ్స్ఆఫ్ వార్త - వరంగల్ జిల్లా:

రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించి, అమలు చేయాలని తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి అన్నారు. సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలమైన తీర్పు వెల్లడించి, దేశంలోని అన్ని రాష్ట్రాలు ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ జనాభా దామాషా ప్రకారం అమలు చేయాలని కోరారు. ఆ అధికారం రాష్ట్రాలకే ఉందని ఇచ్చిన తీర్పు అభినందనీయమన్నారు. ఎమ్మార్పీఎస్ 7 శాతం రిజర్వేషన్ల కోసమేనా...? 30 ఏళ్ల ఉద్యమం చేసింది. ? దీని ప్రకారం కేవలం మాదిగలకు 6,7 శాతం కోసమే ఉద్యమం చేస్తే దానికి అర్థంలేదని, తెలంగాణ మాదిగల చిరకాల డిమాండ్ 12 శాతాన్ని అమలు చేయాలన్నారు. అసెంబ్లీలో ప్రకటించిన విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరగా ఎస్సీ వర్గీకరణకు ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చి, మాదిగలకు విద్య, ఉద్యోగ, ఉపాధిలలో 12 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. పంజాబ్ రాష్ట్రం వేసిన పిటీషన్ కు అనుకూలంగా సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు తీర్పు ఇవ్వడం సంతోషదాయకమన్నారు. ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంత అన్న మాన్యవార్ కాన్సిరాం ప్రకారం మాదిగలకు సరైన కోట దక్కేందుకు చేసే పోరాటానికి సిద్ధం అవుతున్నామన్నారు. అందుకు భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ఈ నెల 11న హైదరాబాదులో జగజ్జీవన్ రామ్ భవనంలో జరిగే మాదిగ సంఘాల సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాదిగ జాక్ రాష్ట్ర అధ్యక్షులు బొల్లికొండ వీరేందర్, మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్, కాడాపాక రాజేందర్, బరిగెలా బాబు, దుప్పటి కిషోర్ , చక్రి, విజయ్, యలాద్రి, రవి, నవీన్, మహేష్ , ఈ సమావేశంలో పాల్గొన్నారు.

శంకర్‌పల్లిలో ఒకే మొక్కకు 15 బ్రహ్మ కమలాలు..

టైమ్స్ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:

బ్రహ్మ కమలం ఒక పువ్వు పూసిందంటేనే జనం ఆసక్తిగా చూస్తారు. అలాంటిది ఒక బ్రహ్మకమలం మొక్కకి ఏకంగా పదుల సంఖ్యలో పుష్పాలు పూయడం నిజంగా అద్భుతం. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన ప్రముఖ వ్యాపారస్తుడు గండేటి శ్రీరాములు గౌడ్, స్వరూప ఇంట్లో బ్రహ్మ కమలం ఏకంగా 15 పుష్పాలు వికసించాయి. ఒకేసారి 15 పుష్పాలు పూయడంపై ఇంటి యజమాని కూడా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇంత పెద్ద సంఖ్యలో బ్రహ్మ కమలాలు పూస్తాయని అనుకోలేదన్నారు. ఇన్ని పుష్పాలు ఒక్కసారే పూయడంతో చుట్టుప్రక్కల వారు చూడటానికి ఆసక్తి చూపించారు. వికసించిన పుష్పాలను చూసేందుకు ప్రజలు బారులు తీరారు. తాను ఎంతో ఇష్టంతో పెంచుకున్న బ్రహ్మకమలం మొక్క ఒక్కసారిగా 15 పుష్పాలు వికసించడం చాలా ఆనందంగా ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో చాలా మందికి బ్రహ్మ కమలాలు విరబూస్తున్నాయి. కానీ ఏకంగా 15 పుష్పాలు పూయడం చర్చనీయాంశమైంది. బ్రహ్మ కమలం శివునికి అత్యంత ప్రీతికరమైనది భక్తుల విశ్వాసం. హిమాలయాల్లో దొరికే ఈ మొక్క ఇంట్లో ఉంటే మంచిదని అందరూ భావిస్తారు. కొన్ని గంటలు మాత్రమే వికసించే ఈ అందమైన పుష్పాన్ని చూసేందుకు జనాలు కూడా పెద్ద సంఖ్యలో వస్తుంటారు. కానీ కొన్ని మొక్కలకు మాత్రమే ఇలా భారీ పుష్పాలు వికసిస్తాయి అంటున్నారు.

తెలంగాణ ఫ్యూచర్ స్టేట్

(మొదటి పేజీ తరువాయి)..

ప్రతినిధులంతా తెలంగాణకు రావాలని ఆహ్వానం పలికారు. "మా రాష్ట్రానికి రండి. మీ భవిష్యత్తును ఆవిష్కరించుకోండి. అందరం కలిసి సరికొత్త భవిష్యత్తును తీర్చిదిద్దుకుందాం" అని పిలుపునిచ్చారు. అలాగే, తన పర్యటనలో భాగంగా అడోబ్ సీఈవో శంతను నారాయణ్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన హైదరాబాద్ 4.0 సిటీ నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ ఏర్పాటు తదితర ప్రణాళికల్లో భాగస్వామి కా వాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు.

మీకు మంచి ప్రతిఫలం

అమెరికాలో ఐటీ కంపెనీలు నడుపుతున్న వాళ్లు తెలంగాణకు వచ్చి పెట్టుబడులు పెట్టాలని, హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి డాల్‌సలో ఐటీ సర్వీస్ అలయన్స్ మీట్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. "మీరు పెట్టే ప్రతి రూపాయి భవిష్యత్తులో మంచి పెట్టుబడిగా మారుతుంది. ఎన్నో ఏళ్లు కష్టపడి చరిత్రాత్మక హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లను నిర్మించుకున్నాం. ఇప్పుడు మనమంతా కలిసి ప్రపంచ స్థాయిలో నాలుగో సిటీని తయారు చేసుకుందాం" అని పిలుపునిచ్చారు. అయితే.. అమెరికాలోని అన్ని ప్రతిష్ఠాత్మక ఐటీ కంపెనీల గొంతుకగా ఐటీ సర్వీసెస్ అలయన్స్ ఈ ఏడాది చివర్లో తమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అలయెన్స్ ప్రతినిధులు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని కూడా ఉత్సవాలకు హాజరు కావాలని ఆహ్వానించారు.

హైదరాబాద్‌లో ఆమ్జెన్ రిసెర్చ్ సెంటర్

అమెరికాలోని అతి పెద్ద బయో టెక్నాలజీ కంపెనీ ఆమ్జెన్ త్వరలో హైదరాబాద్‌లో కొత్తగా రిసెర్చ్ అండ్ డెవల్‌పమెంట్ విభాగాన్ని ప్రారంభించనుంది. హైటెక్ సిటీలో దీనిని ప్రారంభించనుంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుతో శాన్‌ఫ్రాన్సిస్కోలోని ఆమ్జెన్ ఆర్ అండ్ డీ కేంద్రంలో కంపెనీ ఎండీ డేవిడ్ రీస్, నేషనల్ ఎగ్జిక్యూటివ్ సోమ్ చటోపాధ్యాయ సమావేశమై ఈ నిర్ణయం ప్రకటించారు. ఈ ఏడాది చివరి త్రైమాసికం నుంచి కార్యకలాపాలు ప్రారంభిస్తామని చెప్పారు. రేవంత్ మాట్లాడుతూ.. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆమ్జెన్ తమ ఆర్‌అండ్‌డి కేంద్రంగా హైదరాబాద్‌ను ఎంచుకోవటం గర్వించదగ్గ విషయమన్నారు. బయో టెక్నాలజీ రంగంలో హైదరాబాద్ ప్రాధాన్యం మరింత ఇనుమడిస్తుందని అభిప్రాయపడ్డారు. బయో టెక్నాలజీ రంగంలో తమ కంపెనీ 40 సంవత్సరాలుగా పని చేస్తోందని, వంద దేశాల్లో కార్యకలాపాలు విస్తరించి ప్రపంచంలోనే అగ్రగామి సంస్థగా గుర్తింపు సాధించామని ఆమ్జెన్ ఎండీ డాక్టర్ రీస్ అన్నారు.

గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటు..

రాజధానిలో దశలవారీగా రూ.3,350 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నామని, 'నెక్స్ట్ జనరేషన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పవర్డ్ గ్రీన్ డేటా సెంటర్'ను నిర్మిస్తామని ఆరమ్ ఈక్విటీ పార్ట్‌నర్స్ సంస్థ ప్రకటించింది. సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబుతో ఆ సంస్థ సీఈవో, చైర్మన్ వెంకట్ బుస్సా భేటీ అయ్యారు. అనంతరం తెలంగాణలో విస్తరణ ప్రణాళికలతో పాటు భారీగా పెట్టుబడులను ప్రకటించారు. ఆరమ్ సంస్థ నిర్ణయంపై సీఎం రేవంత్ సంతోషం వ్యక్తం చేశారు. గ్రీన్‌డేటా సెంటర్ ఏర్పాటుతో రాష్ట్రంలో భారీగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు.

పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల స్థాయికి: మంత్రి శ్రీధర్ బాబు

రాబోయే పదేళ్లలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ డాలర్ల (రూ.80లక్షల కోట్లు) స్థాయికి తీసుకుపోవాలని సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకన్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. హైదరాబాద్‌ను పునర్నిర్మించే వ్యూహంతో ఉన్నామని వివరించారు. హైదరాబాద్ త్వరలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, టెక్నాలజీ సెంటర్‌గా అవతరిస్తుందని చెప్పారు. టెక్ పరిశ్రమలకు తెలంగాణలో అనుకూల వాతావరణం ఉందని, యునికార్న్ ప్రతినిధులు హైదరాబాద్‌ను సందర్శించాలని ఆహ్వానించారు.

రెవెన్యూ అధికారి రూ.6.07 కోట్ల ఆస్తి

(మొదటి పేజీ తరువాయి)..

పట్టింది. దాసరి నరేంధర్, అతని భార్య, తల్లి పేర్ల మీద ఆయా బ్యాంకు లలోని 7 అకౌంట్లలో రూ.1.10 కోట్లు నగధు ఉన్నట్లు అదారాలు లభించాయి. అంతేకాకుండా అతని ఇంటిలో 51 తులాల బంగారు అభరణాలను గుర్తించారు. నిజామాబాద్ జిల్లాలో, ఇతర ప్రాంతాలలో 17 వివిధ ప్రాంతలాలోని స్థిరాస్థుల విలువ రూ.1.98 కోట్లుగా లెక్కించారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో తోలిసారి ఒక ఉద్యోగి వద్ద ఆదాయానికి మించి అస్థులు కూడబెట్టిన ఘటనలో అతి పెద్ద కేసుగా ఎసిబి అధికారులు తెలుపుతున్నారు. మార్కెట్ (రిజిస్ట్రేషన్) రేటు ప్రకారమే ఆస్థుల విలువ రూ.6.07 కోట్లు అని తెలింది కాని బహిరంగ మార్కెట్ లో దాని విలువ నాలుగింతలు ఉంటుందని సమాచారం. నరేంధర్ కు తెలంగాణతో పాటు మహరాష్ట్రలోని బందువుల పేరుమీదా బినామి ఆస్తులు కోట్లలో కూడబెట్టారని ఆరోపణలు ఉన్నాయి. ఈ మేరకు ఎసిబి అధికారులు కేసు నమోదు చేసి నరేందర్ ను రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఎసిబి డిఎస్పీ తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లనే సుంకిశాల ప్రమాదం : కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)..

మేడిగడ్డ ఘటన జరిగినప్పుడు ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ ఆ ఘటనను తాము దాచిపెట్టలేదని గుర్తుచేశారు.

కాంగ్రెస్ చిల్లర ప్రచారానికి ప్రకృతే సమాధానం చెబుతుంది

తమ ప్రభుత్వం సాగు, తాగునీటికి ప్రాధాన్యం ఇచ్చిందని కెటిఆర్ తెలిపారు. ఎస్ఎల్‌బిసి టన్నెల్ పనులు కూడా వేగంగా చేశామన్నారు. హైదరాబాద్‌లో శాంతి భద్రతలు సరిగ్గా లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేర్లు మార్చడమేనా మార్పు అంటే అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులకు సరుకు లేదు.. సబ్జెక్టు లేదని విమర్శించారు. బ్యారేజ్ గేట్లు ఎప్పుడు దించుతారో కూడా తెలియదని చెప్పారు. కాళేశ్వరం ఫెయిలైతే అన్ని రిజర్వాయర్లకు నీళ్లు ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు. నీళ్ల విషయంలో కెసిఆర్‌కు పేరు వస్తుందనే ఆరోపణుల చేస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి చేతగాని తనంతోనే ఈ అంశాన్ని దాచిపెట్టారని ఆరోపించారు. మంచి జరిగితే వారి ఖాతాలో, చెడు జరిగితే తమ ఖాతాలో వేస్తున్నారని విమర్శించారు. సుంకిశాలను త్వరలో బిఆర్ఎస్ బృందం సందర్శిస్తుందని చెప్పారు. కాంగ్రెస్ నేతల చిల్లర ప్రచారానికి ప్రకృతే సమాధానం చెబుతుందని వెల్లడించారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066